VISALAANDHRA VIJAYAWADA Phone No. 378

4 పేజీలు ఒక అణా. రిజిష్టర్డు నెం. A 193

"ఫర్ ఎ లాస్టింగ్ పీస్ - - - - ఫర్ ఎ పీపుల్సు డెమాక్రసీ"

[ప్రపంచంలోని 10 భాషలలో ప్రతివారం వెలువడే కామిన్‌ఫారం పత్రిక]
ఇంగ్లీషుప్రతి. సంవత్సర చందా 4 రూపాయలు మాత్రమే

ఈక్రింది అడ్రసుకు మనియాడరు పంపితే సంవత్సరబుకు రాష్ట్రానికి నుండి మీకు పోస్టు చేయబడుతుంది.

పీపుల్సు పబ్లిషింగ్ హౌస్ లిమిటెడ్,
ఖన్నాబిల్డింగ్, ఇర్విన్ హాస్పిటల్ ఎదుట, న్యూఢిల్లీ.

విశాలాంధ్ర

సంపుటి 4 ★ విజయవాడ: మంగళవారం ఫిబ్రవరి 11; 1956 ★ సంచిక 321

భాషా సమస్యలను పదేళ్లవరకూ వాయిదా వేయాలట

మద్రాసు, ఫిబ్రవరి 13

ప్రస్తుతం దేశ నిర్మాణాన్ని దృష్టిలో పుట్టుకొన్నట్లయితే భాషా సమస్యలను కనీసం పదేళ్ల వరకు వాయిదా వేయడం మంచిదని ప్రధాని నెహ్రూగారు నేడిక్కడ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

స్వతంత్ర పోరాటంనాటిమాటలుఇప్పుడుఆచరణయోగ్యంకావట

భాషారాష్ట్రాలపై కాంగ్రెస్ వైఖరిలో మార్పుకు పంత్, అజాద్‌ల సమర్థన

రాష్ట్రాల నిర్మాణ తీర్మానానికి కాంగ్రెసు మహాసభ ఆమోదం: మహాసభ సమాప్తి

మహీదనగర్, ఫిబ్రవరి 12

రాష్ట్రాల పునర్నిర్మాణ తీర్మానాన్ని అరవయ్యొక టవ కాంగ్రెస్ మహాసభ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది. తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ మౌలానా అజాద్, హింసా చర్యలద్వారా రాష్ట్రాల పునర్నిర్మాణ నిర్ణయాలను మార్చగలమని ఎవరైనా అనుకుంటున్నట్లయితే, అది అసాధ్యమని గ్రహించడం మంచిది అని ఉద్ఘాటించారు.

ఈవేళ సాయంత్రం 7-45 గంటలకు వందేమాతరం పాటతో కాంగ్రెసు మహాసభ సమాప్తమైంది.

రాష్ట్రాల పునర్నిర్మాణంపై విషయనిర్ణయసభ ఆమోదించిన తీర్మానాన్ని మహాసభలో మౌలానా అజాద్ ప్రతిపాదించారు. దేశైక్యత ప్రధానమని, ఇతరవిషయాలు అప్రధానములని గ్రహించవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు. తన ఆరోగ్యం సరిగాలేదని అందుచేత విషయనిర్ణయ సభ సమావేశాలలో మాట్లాడలేదని అన్నారు.

స్వాతంత్ర్య సముపార్జన తర్వాత భాషారాష్ట్రాల సమస్య ప్రాముఖ్యతగా కొత్త స్వరూపం వచ్చిందని చెబుతూ మౌలానా అజాద్ ఇలా అన్నారు:

"భాష ముఖ్యమైన అంశమే అయినప్పటికీ, స్వతంత్ర భారతదేశంలో భాషాప్రాతిపదికమీద పరిష్కారాల సమస్యను పరిష్కరించడం సాధ్యంకాదు.

భాషా రాష్ట్రాల చరిత్ర

"గత ముప్పయ్యేళ్లుగా కాంగ్రెస్ భాషారాష్ట్రాలను కోరుతూవచ్చిందని, ఇపుడు తన అభిప్రాయాలను మార్చుకుందని కాంగ్రెసును విమర్శించేవారు అంటున్నారు. కాంగ్రెస్ భాషారాష్ట్రాలను కోరుకూ వచ్చిందన్న విషయంలో నిజం వుందని ఒప్పుకుంటాను. అయితే ఇది పాక్షికసత్యం మాత్రమే. పాక్షికసత్యాలు దురభిప్రాయాలకు దారితీస్తాయి. మనం స్వాతంత్ర్య పోరాటం జరుపుతున్న కాలంలో కాంగ్రెస్ ఈ మాట చెప్పింది. బ్రిటిష్ పాలనలో అధికార భాషఇంగ్లీషుగా వుండేది. ఇంగ్లీషులో రాయడం, మాట్లాడ్డం గౌరవప్రదంగా కొత్తతరాలవారు భావించేవారు. ప్రజలను వెర్రిపప్పడంలో ఇంగ్లీషు భాష కొంత పాత్రవహించిందనడంలో సందేహం లేదు. అయితే దానివల్ల దుష్ప్రభావాలు కూడా సంభవించాయి. విద్యావంతులైన కొద్దిమంది ప్రజాసామాన్యానికి దూరమైనారు. ఉభయులమధ్య భావఒకఅగడ్తగాడగా నిలిచింది. తమ మాతృభాషలో మాట్లాడడం, రాయడం అసమర్థతకు చిహ్నమని విద్యావంతులైన వారు భావించే పరిస్థితి ఏర్పడింది.

"ఈ పరిస్థితిలో ప్రజల జీవితంలో భాషకుగల ప్రాముఖ్యతను కాంగ్రెస్ నొక్కి చెప్పవలసి వచ్చింది. భాషాప్రాతిపదికపై రాష్ట్రాలు నిర్మించాలని చెప్పడం జరిగింది. అయితే అదే ఏకైక ప్రాతిపదిక కాదు. ఇతర విషయాలనుకూడా దృష్టిలోకి తీసుకోవాలని భావించబడింది.

పరిస్థితుల మార్పు

"దేశం స్వతంత్రమైనపుడు, ఈవిషయానికి ప్రాముఖ్యత వచ్చింది. ప్రధానమైనభావాలకు రాజ్యాంగంలో తగిన పరిగణనఇచ్చినప్పటికీ, రాష్ట్రాల

(తరువాయి నాలుగవ పేజీలో)

పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు వంతు

త్వరలోనే తగుచర్యలు తీసుకొంటామని ప్రధాని ప్రకటన

మహీదనగర్, ఫిబ్రవరి 13

పరిశ్రమల నిర్వహణ విషయంలో కార్మికులకుకూడా వంతు వుండడానికి అనువైన చర్యలను త్వరలోనే తీసుకొనగలమని ప్రధాని నెహ్రూ నేడిక్కడ భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్వర్యాన జరిగిన కార్మిక సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

ప్రస్తుతం పెట్టుబడి దారులకూ కార్మికులకూగల సంబంధాలు అంత బాగా లేవని ఆయన అన్నారు.

పారిశ్రామిక వ్యవహారాలలో కార్మికులు ఇంకా పెద్దపాత్రవహించవలసిన తరుణం వచ్చింది అన్నారు. అందుకని పరిశ్రమల నిర్వాహణ బాధ్యతలో కార్మికులకు తగినంత వాటావుండాలన్నారు.

బొంబాయి ఘటనలపైగుజరాత్ కమ్యూనిస్టు కమిటీ ప్రకటన

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 10

బొంబాయిలో శాంతి నెలకొల్పడంలో వామపక్షాలు చేయవలసినంత కృషి చేయలేదని గుజరాత్ కమ్యూనిస్టు కమిటీ నేడు ప్రకటించింది. సంయుక్త మహారాష్ట్ర ఆందోళన కొనసాగిస్తూనే నగరంలోని మహారాష్ట్రీయులలో విశ్వాసాన్ని పెంపొందించి వారి పరిరక్షణకై తగు చర్యలు తీసుకోవాలని ఆ ప్రకటనలో ఉంది.

మహారాష్ట్ర పత్రికా రచయితల సదస్సు

పూనా, ఫిబ్రవరి 12

మహారాష్ట్ర పత్రికా రచయితల సదస్సు నేడిక్కడ జరిగింది. పత్రికా విచారణ సంఘంలో సభ్యులుగా పని చేసిన శ్రీ పి. హెచ్. పట్వర్ధన్ సదస్సును ప్రారంభించారు. బొంబాయి క్రానికల్ సహాయ సంపాదకులు శ్రీ జి. ఎస్. ఆచార్య అధ్యక్షత వహించారు.

తమ హక్కుల విషయమై ప్రజలు అప్రమత్తులుగా ఉండాలి

కాంగ్రెసు మహాసభలో మహారాష్ట్రకాంగ్రెసు నాయకుడు శ్రీ గాడ్గిల్ హెచ్చరిక

మహీదనగర్, ఫిబ్రవరి 12

డబ్బును, అధికారాన్ని ప్రేమించే వారి పాదాలక్రింద తమ హక్కులు ప్రయోజనాలు పడి నలిగిపోకుండా ప్రజలెప్పుడూ అప్రమత్తులై ఉండాలని కాంగ్రెసు మహాసభలో ఆర్థిక విధాన తీర్మానంపై మాట్లాడుతూ మహారాష్ట్ర కాంగ్రెసు నాయకుడు శ్రీ గాడ్గిల్ అన్నారు.

ఆయన ఇలా అన్నారు:

స్వేచ్ఛపై చెల్లించవలసిన మూల్యం అప్రమత్తత. మంచి తీర్మానాలు చేసినంతమాత్రాన తమ సమస్యలు పరిష్కారమైపోతాయని అనుకోకూడదు. సోషలిస్టు సమాజ విధానమంటే ప్రజల రాజకీయ ఆర్థిక సమానత్వం. రాజ్యాంగచట్టంలో రాజకీయ హక్కులు నిర్వచించారు. సాంఘిక సమానత్వంకూడా చట్టాలద్వారా కొంతవరకు తీసుకొనివచ్చారు. కాని అన్నిటికంటె ముఖ్యమైనది ఆర్థిక సమానత్వం. దానికి దీర్ఘ ప్రజలు మధ్య అంతరం తగ్గించాలి. డాక్టర్ల, లాయర్ల కొడుకులు పరీక్షల్లో ఉత్తీర్ణులై ఆర్థికంగా అవకలం కిస్తారు. కాని ఒక మేకేనంగ్ ఏజెంటు కొడుకు శుద్ధమూర్ఖుడైనా సంపన్న ఆర్థిక అధికారి అవుతాడు. ఈవిధంగా సంపద కేంద్రీకరణ పనికిరాని లేనిపక్షంలో కొద్దిమంది చేతుల్లో అధికార కేంద్రీకరణ జరుగుతుంది. ఇంతవరకు మన అనుభవం ఇదే."

కాంగ్రెసు మహాసభలో మహారాష్ట్రకాంగ్రెసు నాయకుడు శ్రీ గాడ్గిల్ హెచ్చరిక

శాంతియుత ప్రదర్శనలపై కూడా కాంగ్రెసు కన్నెర్ర

మాస్టర్ తారాసింగ్ విమర్శ

అమృతసర్, ఫిబ్రవరి 12

ప్రజలు తమ అభిప్రాయాన్ని ప్రకటించడానికి చేపట్టిన శాంతియుత పద్ధతులు కూడా కొంతమంది కాంగ్రెసు నాయకులకు కంటగింపుగా వుందని అకాలీనాయకుడు మాస్టర్ తారాసింగ్ నేడు విమర్శించారు.

అకాలీ మహాసభలో ఉపసంహారోపన్యాసంఇస్తూ కాంగ్రెసు మహాసభలో కొందరుప్రముఖులు ఊరేగింపులను కంటగించుకొంటూ దేనిని ప్రసంగాలను ఆయన ప్రస్తావించారు.

"రాష్ట్రాల పునర్విభజన సమస్యపై మా అభిప్రాయాలను హింసాత్మక పద్ధతులలో వ్యక్తపరచ దలచుకొనలేదు. అందుకనే పిక్కెటింగు ఒక పెద్ద ఊరేగింపు తీయాలని నిశ్చయించాం" అని మాస్టర్ తారాసింగ్ అన్నారు.

కాంగ్రెసు అధ్యక్షపదవికి అకాలీ నాయకులకు ఫిబ్రవరి 17 నుంచి పంజాబు సమస్యపై తిరిగి చర్చలు ప్రారంభం కానున్నదని ఆయన చెప్పుకొచ్చారు.

మలయాస్వాతంత్ర్య ప్రకటనలో షరతులు?

డాటోసర్ అన్‌చిన్‌జాఫర్ హెచ్చరిక

పెనాంగ్, ఫిబ్రవరి 12

"అవకాశం వుంటే" అనే షరతుపెట్టి మలయాకు 1957 ఆగస్టు 31 నాటికి స్వాతంత్ర్యం ఇస్తామన్న ప్రకటనలో ప్రమాదం వుందనీ, ఆ షరతు ఒక రహస్య ఆయుధం కావచ్చునని నెగారా (జాతీయ) పార్టీ అధ్యక్షుడు డాటోసర్ ఆన్ బిన్ జాఫర్ నేడిక్కడొక సభలో హెచ్చరిక చేశారు.

మలయా స్వాతంత్ర్యం చర్చలకై లండన్ వెళ్ళిన రాయబారవర్గం కొన్ని ప్రాథమిక విషయాలను తేల్చుకోలేక పోయిందనికూడా ఆయన అన్నారు.

మలయా స్వాతంత్ర్య రాయబారం నడిపిన మలయా ముఖ్యమంత్రి టెంకూ అబ్దుర్రహమాన్ దౌత్యం విజయంపొందిందనీ, కానీ స్వతంత్రమలయాహోదా, ఏమిటో, దేశంలో ఏర్పడబోయే చట్టబద్ధ ప్రభుత్వం స్వరూపం ఏలావుంటుందో, ఆయన ఖండితంగా తేల్చుకోకపోవడం దురదృష్టకరమనీ ఆయన అన్నారు.

రాణీమెక్కా స్థానం ఎట్టిదో, మలయాలోని బ్రిటిష్ స్థావరాలయిన పెనాంగ్, మలాకాల భవిష్యత్తు ఏమిటో, మలయానంతటా ఒకే జాతీయ రాజ్యాంగంగా ఏర్పరచడం గురించే ప్రసంగం ఈ చర్చలలో రానేలేదని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు వ్యతిరేక యుద్ధానికే ప్రాముఖ్యత

కౌలాలంపూర్, ఫిబ్రవరి 12

మలయాలో కమ్యూనిస్టువ్యతిరేక యుద్ధానికే ప్రథమ ప్రాముఖ్యత ఇవ్వబడుతుందని మలయాలోని బ్రిటిష్ హైకమిషనర్ సర్ మాల్కం మాక్డొనాల్డ్ మాగ్డిల్లివే నేడిక్కడ అన్నారు.

మాగ్డిల్లివే లండన్‌లో జరిగిన మలయా స్వాతంత్ర్య సంప్రదింపుల్లో పాల్గొనాని నేడే ఇక్కడకు వచ్చారు. మలయా ముఖ్యమంత్రి టెంకూ అబ్దుర్రహమాన్ ఈయుద్ధ నిర్వహణకై ఒక కమిటీని నియమిస్తారనీ, ఆ కమిటీకి ముఖ్యమంత్రి అధ్యక్షులుగా వుంటాడనీ ఆయనఅన్నాడు.

పాకిస్తాన్ రాయబారుల సమావేశం

కరాచీ, ఫిబ్రవరి 12

మధ్యప్రాచ్య దేశాలలో వున్న పాకిస్తాన్ రాయబారులను సంప్రదింపులకై పాకిస్తాన్ ప్రభుత్వం పిలిపించింది. వీరిప్పుడు బ్రాడ్ సంస్థలో పాకిస్తాన్ చేరడంకలవ మధ్యప్రాచ్య దేశాలలో గల సంబంధాలలో ఏర్పడిన చిక్కులను గురించి చర్చిస్తారు. సమావేశం రేపు ప్రారంభమవుతుంది.

ఇస్రాయేల్‌లమధ్య ఆర్థిక సహకార సమస్యల్ని గురించి చర్చించేటందుకై ఇస్రాయేల్ ప్రభుత్వ సభ్యుడు డేవిడ్ కోహన్ నాయకత్వాన ప్రతినిధివర్గం నంగూన్ వచ్చింది.

భోపాల్ భూకంపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13

భోపాల్‌లో ఇటీవల వస్తున్న భూకంపాలు కేవలం స్థానికమైనవేనని అవి భూగర్భంలోవున్న నీరు సర్దుకొనడంవల్ల ఏర్పడిన కంపాలేనని నక్షత్రశాలల అధిపతి శ్రీ ఎస్. బాస్తూ అంటున్నారు. ఈమధ్య ఇటీవల భూకంపం కలిగిన ప్రదేశాలకు వెళ్ళి పరిశీలించివచ్చారు.

హిందీలో ప్రభుత్వ వ్యవహారాలు

ఉత్తరప్రదేశ్‌లో

లక్నో, ఫిబ్రవరి 21

రాష్ట్రపరిపాలన వ్యవహారాలలో ఇంగ్లీషుస్థానే హిందీని ప్రవేశపెట్టడానికి యు. పి. ప్రభుత్వం కొన్ని పనులను అమలుజరప నిశ్చయించింది.

ప్రతి కార్యాలయంలోనూ ఉన్నతాధికారి తన నిత్య కార్యక్రమాలతోపాటు "హిందీలోకి మార్పు" ఎలా అమలు జరుగుతుందో అజమాయిషీ చేస్తూవుండాలి.

గుమస్తాలు పనిగంటల తర్వాత హిందీలైపు, సంక్షిప్తలేఖనాలను నేర్చుకొనడానికి తగుఅవకాశాలుకల్పిస్తారు. హిందీలో మంచి ప్రావీణ్యం సంపాదించిన వారికి యోగ్యత పెరుగుతుంది.

ప్రభుత్వ ప్రధాన కార్యాలయం నుంచి ఇతర కార్యాలయాలకు వెళ్ళే లెక్కలన్నీ ఇకమీద హిందీలోనే వుంటాయి. కాగా వాటి ఆంగ్లానువాదాన్నికూడా వాటికి జోడిస్తారు.

ప్రభుత్వానికి వచ్చిన లెక్కలన్నింటికీ హిందీలోనే జవాబిస్తారు.

హైకోర్టు పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారుకూడా హిందీలోనే వారి ఆదేశాలను ప్రచురించాలని ప్రభుత్వం కోరింది.

ఆంధ్రలో పరిశ్రమల పరిస్థితి: ప్రభుత్వ సమీక్ష

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, ఫిబ్రవరి 11

ఆంధ్రరాష్ట్రంలో వ్యక్తులు పరిశ్రమలను స్థాపించే అవకాశాలు చాలాతక్కువగా కన్పిస్తున్నాయని ప్రభుత్వ పారిశ్రామిక వ్యవహారాల సమీక్షనల్ల వ్యక్తమౌతుంది.

గత జూలైనుండి అక్టోబరు వరకు భారతప్రభుత్వం కొత్తఫాక్టరీలు స్థాపించేందుకు 58 లైసెన్సులు, ఇప్పుడున్న ఫ్యాక్టరీల విస్తరణకు వాటిలో కొత్త రకం సరుకులు తయారుచేసేందుకు 91 లైసెన్సులు ఇచ్చినట్టు మొన్న వెలువడిన గెజెట్‌లో ప్రకటింపబడినది. కొత్తఫ్యాక్టరీల స్థాపనకు ఇచ్చిన 58 లైసెన్సులలో ఆంధ్రకు సంబంధించినవి రెండు మాత్రమే 1. విశాఖపట్నంలోని నూనెశుద్ధి కర్మాగారం, 2. గరివిడిలోని (శ్రీకాకుళం జిల్లా) ఫ్రేగ్రాంగనీసు ఫ్యాక్టరీ.

కాల్ సెక్సువారు స్థాపించే ఈ నూనెశుద్ధికర్మాగారంలోసంవత్సరానికి 7 కోట్ల 40 లక్షల గాలన్లు గాసోలిన్, 2 కోట్ల 94 లక్షల గాలన్లు కిరసనాయిల్, 3 కోట్ల 16 లక్షల గాలన్లు డీసిల్ ఆయిల్, 2 కోట్ల 65 లక్షల గాలన్లు 'స్టీయల్ ఆయిల్' తయారు చేసేందుకు లైసెన్సు ఇచ్చారు. గరివిడి ఫ్యాక్టరీలో సంవత్సరానికి 30 వేల టన్నుల ఫ్రెగ్రాంగనీసు తయారు చేయగలరు. ఫ్యాక్టరీల విస్తరణకై ఇచ్చిన 91 లైసెన్సులలోనూ ఆంధ్రకు సంబంధించినది ఒక్కటే; విశాఖపట్నంలోని "కిన్లంపూడి షుగర్ మిల్స్"కు రోజుకు 3 వందల టన్నుల చెరకు గానుగకు వేయడానికి లైసెన్సు ఇచ్చారు.

ఆంధ్రదేశం పారిశ్రామికంగా వెనుకబడి ఉన్నదనటానికేకాక, ఆంధ్రలో కొత్తగా పరిశ్రమలు స్థాపించటానికికూడ ఎవరూ ముందుకు రావడంలేదనడాని కిది తార్కాణం.

భారీ పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యత ఇచ్చే ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలోకూడ ఆంధ్రదేశంలో పరిశ్రమలకు చెప్పదగిన మొత్తం

(మిగతా 2వ పేజీలో)

చలనచిత్ర నిర్మాణము నందొక విచిత్ర సంఘటనము
ఆబాల గోపాలమును ఆనందింపజేయు ఆదర్శ చిత్రము
ఏ. వి. ఎం. ప్రొడక్షన్సు వారి
అపూర్వ పౌరాణిక చిత్రము

నాగుల చవితి

నాగదేవత మానవదేవి ఆంధ్రులకుచేయు విజ్ఞాపనము —

సోదర సోదరీ మణులారా!

"భగవంతునకు కన్నబిడ్డలకన్న భక్తులే యెక్కువ" అన్నమాట ముమ్మాటికీ నిజం. దీనికి నా చరిత్రే నిదర్శనం, నేను పరమేశ్వరుని మానస పుత్రిని. నాగలోకానికి అధిదేవతను. నాకు నాగలోకంలో తప్ప మరేలోకంలోనూ పూజా పునస్కారాలు లేవని, నారద మునీంద్రుని వల్ల తెలుసుకున్నాను. మా నాన్నగారి నడిగి చూశాను. లాభంలేక పోయింది.

చంద్రధర మహారాజువంటి పరమ శివభక్తునిచేత పూజలందుకోగలిగితే ముల్లోకారాధన లందుకోవడం సులభమని నారద మునీంద్రులు చెప్పారు. ఆ ఉపాయం చక్కగా కనిపించింది. వెంటనే నేను చంద్రధరునికి ప్రత్యక్షమై నన్ను పూజింపవలసిందని అడిగాను. 'సనేమిరా' నిన్ను పూజింప నన్నాడు. కేవల మానవ మాత్రుడు చంద్రధరునికే అంత తలబిరుసుంటే — సాక్షాత్తు ఈశ్వర పుత్రిని నా కెంత పట్టుదల వుండాలనిపించింది. ఆనాడు మొదలు చంద్రధరుని రాసిరంపాన్ని పెట్టేశాను. ఎన్ని కష్టాలుపెట్టినా అతడు చెక్కుచెదర లేదు. అతని భక్తముందు నాశక్తి ఎంతమాత్రం పనికొచ్చిందికాదు. గోరుచుట్టుమీద రోకటి పోటన్నట్టు అతని కొడుకు సతీపిపుల నన్ను శపించింది. నేను పిశాచంగా మారిపోయాను. తక్షణం కైలాసానికి పరుగెత్తి నన్ను రక్షింపుడని మా తలిదండ్రుల కాళ్లమీద పడ్డాను. తమ కుమార్తెనని వారు నన్నేమైనా కరుణించారా? లేదు సరికదా — పతివ్రత శాపాన్ని మార్చడం తమకు సాధ్యంకాదన్నారు, అయితే—

1. నేను కలకాలం పిశాచంగానే వుండిపోయానా?
2. నాకు శాపవిమోచనం ఎలా కలిగింది?
3. నాగుల చవితినాడు నన్నెందుకు పూజిస్తారు?

మాలతి, జానకి, జమున, రఘురామయ్య, మోహన్, నాగేంద్రరావు నటించిన చిత్రం
ఏప్రిల్ 16 వ తేదీన 10 కేంద్రాలలో విడుదల. మీ అభిమాన థియేటరులో
వెండితెరమీద వీనుల పండువుగాచూచి ఆనందించండి.

— విజయ రిలీజ్ —

1956 ఫిబ్రవరి 14 మంగళవారం
మన్మథనామ సంవత్సర
పుష్య బహుళ
తదియ తే. 4—52
పూర్వాభాద్ర రా. 8—6

విశాలాంధ్ర

మంగళవారం 14-2-56.

సోషలిస్టు సమాజం-భారతదేశ పంథా

సోషలిజమే భారతదేశ అంతిమ లక్ష్యమనీ, శాంతియుత విధానాలద్వారా శీఘ్రగతిని సోషలిస్టు సమాజాన్ని నిర్మించాలనిమనం తుదినిర్ణయం చేసుకున్నామని, ప్రధాని నెహ్రూ అమృతసర్ కాంగ్రెసు మహాసభలో ఆర్థిక విధానంపై తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ స్పష్టం చేశారు. ఆ తీర్మానంపై ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ మరికొన్ని అభిప్రాయాలనుకూడా నెలిబుచ్చారు.

ప్రతి దేశము దాని సాంఘిక ఆర్థిక విప్లవానికి మార్గం అదే నెతుక్కోవాలి అనే సూత్రం, నిరాక్షేపణీయమైన సూత్రం. కాని భారత ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధి కవసరమైన పెట్టుబడుల సంపాదనకు, ప్రజా సహకారాన్ని పొందడానికి ఎట్టి మార్గం అవలంబిస్తున్నదో పరిశీలించినపుడే ప్రధాని నెహ్రూ పై సూత్రాన్ని ఎలా ఆచరణలో పెడుతున్నదీ గమనించగలం.

భారతదేశంలో బ్రిటిషు పెట్టుబడులు 600 కోట్లకు పైగా ఉన్నాయి. గత నాలుగేండ్ల లోనూ ఈ పెట్టుబడుల మొత్తం ఇంకా పెరిగింది. ఈ పెట్టుబడుల మీద వడ్డీల రూపంలో లాభాల రూపంలో ఏటా 100 కోట్ల పైచిలుకు ధనం, మన దేశంనుండి బ్రిటనుకు తరలి పోతున్నది. ఈ ప్రవాహాన్ని ఆపటానికి ప్రధాని నెహ్రూ ఏ చర్యలు తీసుకున్నాడ?ని ప్రశ్నిస్తున్నాం.

ఇంపీరియల్ బ్యాంకిని ప్రభుత్వపరం చేయటంద్వారా, జీవిత భీమా వ్యాపారాన్ని జాతీయం చేయటంద్వారా, ప్రభుత్వం, పారిశ్రామికాభివృద్ధి కవసరమైన పెట్టుబడులను సేకరించుటకు ప్రాథమిక చర్యలు తీసుకున్న మాట వాస్తవం. ఈ చర్యలను ప్రజలంతా హర్షించి, బలపరిచారు.

కాని కీలక పరిశ్రమల్లో ప్రధాన స్థానం ఆక్రమిస్తున్న బ్రిటిష్ పెట్టుబడులను ప్రభుత్వం జాతీయం చేయలేదు సరికదా, వాటికి మరికొన్ని హామీలను కూడా ఇస్తున్నది. మాజీ సంస్థానాధిపతులకు, బడాభూస్వాములకు, నందలకోట్లు రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తున్నది. ఈ రెంటిని అరికట్టందే పారిశ్రామికాభివృద్ధి కవసరమైన పెట్టుబడులు ప్రభుత్వానికి లభించవు.

దోపిడీ వర్గాల ప్రాబల్యాన్ని కుంటుపరచి, పెట్టుబడులను సేకరించటానికిబదులు, నోట్ల చెలామణి పెంపకం, అదనపు పన్నుల విధింపు మొదలైన పద్ధతుల ద్వారా పెట్టుబడులను సేకరించవలనని ప్రభుత్వం తలపెట్టుతున్నది. పై చర్యలద్వారా ప్రజలపై భారం హెచ్చి వారి ఆర్థిక స్థితి మరింత దిగజారే ప్రమాదంఉన్నది. దోపిడివర్గాల ప్రాబల్యాన్ని తగ్గించక పైపెచ్చు ప్రజలపై అదనపు భారాన్ని మోపినట్లయితే, పారిశ్రామికాభివృద్ధి ఎలా సాధ్యమౌతుంది? అందుకవసరమైన ప్రజా సహకారం ఎలా లభిస్తుంది? ప్రధాని నెహ్రూ ఇంతగా ఉద్ఘాటించే 'భారతదేశ మార్గం' ఇదేనా? అని ప్రశ్నిస్తున్నాము.

ఇవి భారత ప్రజలందరిని నేడు ఎదుర్కొంటున్న వాస్తవిక సమస్యలు. వీటిని పరిష్కరించడానికి ముందుకు రాలేక నెహ్రూ ప్రభుత్వం తటపటాయించుతోంది. ఈ వాస్తవ పరిస్థితులను గుర్తించ నిరాకరించుచున్న ప్రధాని నెహ్రూ రెండో నైపున సోషలిస్టులను, కమ్యూనిస్టులను "వాస్తవం గుర్తించడం లేదని" ఆక్షేపించుతున్నారు. "తమ మనస్సులో కొన్ని అభిప్రాయాలను ఏర్పరచుకొని దానికి ఖైదీలయ్యారనీ, "ఈ గూడులలో సమస్యలన్నిటినీ, ఎలా ఇలాయిరికించ దలచుకున్నారో తెలియడం లేదనీ" కూడ విమర్శించారు.

నిజానికి బ్రిటీషు సామ్రాజ్య వాదుల పెట్టుబడులను కాపాడుతామని హామీయిచ్చిందీ, ఏటా 100కోట్ల ధనప్రవాహాన్ని బ్రిటనుకు పోనిస్తున్నదీ నెహ్రూ ప్రభుత్వమే. వాటిజోలికి పోరాదనే మనస్తత్వానికి ముందుగానేకట్టుబడి, 'ఆగుడులోపలే' ఆలోచించుతూ భారత పారిశ్రామికాభివృద్ధికి పరిమితులేర్పరచుతున్నదీ ప్రధాని నెహ్రూయే. వాటిని వదల్చుకుని, సూటిగా మనదేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించ గలిగినపుడు ద్వితీయ పంచవర్ష ప్రణాళికను జయప్రదం చేయగలుగుతాము.

భారతదేశంలో సోషలిస్టు సమాజ నిర్మాణంజరగాలన్నా, అందుకవసరమైన ప్రాతిపదికలు ఏర్పడాలన్నా, భారత ప్రభుత్వం బ్రిటీషు పెట్టుబడులను స్వాధీనం చేసుకోవాలి. సంస్థానాధీశులకు, బడాభూస్వామ్య వర్గాలకు చెల్లిస్తున్న నష్టపరిహారాన్ని ఆపాలి. గుత్త పెట్టుబడిదారుల అధిక లాభాలను అదుపులో పెట్టాలి. ఈ కనీస చర్యలకు ప్రభుత్వం పూనుకున్నపుడే భారత పారిశ్రామికాభివృద్ధి కవసరమైన పెట్టుబడులు, ప్రజా సహకారము, లభించగలవు. భారతదేశం పారిశ్రామికాభివృద్ధికి అవలంబించవలసిన మార్గం ఇదే.

నవలారచనలో ఆంధ్రులు వెనుక బడరాదు

విశాలాంధ్ర సంస్కృతీ సభలసందర్భంలో జరిగిన సాహిత్య గోష్ఠిలో శ్రీశ్రీ ప్రసంగం

రాజమండ్రి, ఫిబ్రవరి 12

"అన్ని దేశాలవారూ ప్రజల సమగ్రజీవితాన్ని చిత్రించే నందల పేజీల నవలలు వ్రాస్తుంటే మనవారు పట్టుమని పదిపేజీలు వ్రాయలేక పోతున్నారు. నవలా రచనలో ఆంధ్ర రచయితలు వెనుకపడి ఉన్నారు. మన కృషిని ఈ విషయంలో పెంపొందించుకోవాలి" అని నేడు ఆంధ్ర సంస్కృతీ మహాసభల సందర్భంలో శ్రీ శ్రీ ప్రసంగిస్తూ అన్నారు.

ఆంధ్ర సంస్కృతీ సభలో రెండవ రోజున నేడు ఆధునిక సాహిత్యంపై చర్చజరిగింది. శ్రీ శ్రీ తమ ప్రసంగంలో యిలా అన్నారు:

"ఆధునికం అంటే తక్షణం కందుకూరి, గురజాడ ప్రత్యక్షంగా కనిపిస్తారు. దృగ్గోచరమవుతారు. ఆధునిక అంటే ప్రతిక్షణమున్న అని ప్రాచీన అంటే వచ్చిపోయిన అని, ప్రమాదకరంగా కొందరు అర్థం చేసుకుంటున్నారు. అల్లా అర్థం చేసుకోరాదు.

కవులలో వయస్సు తరగతులున్నాయి. 90 సంవత్సరాల వయస్సుగల వృద్ధ కవుల్లో బాల్యపు చిలిపితనం గోచరిస్తుంది. షష్టిపూర్తి వయస్సుగల విశ్వనాథ, తల్లావఝ్ఝుల మంచి హాలాహలాన్ని ప్రదరిస్తున్నారు.

ఆధునిక ఆంధ్ర సాహిత్యంగూర్చి మాట్లాడాలంటే అది సాధ్యమా? సాహిత్యం అంటేనే మహాసముద్రం. సముద్రం యీదడం యెంతకష్టమో సాహిత్యంగూర్చి ప్రసంగించటం అంత కష్టమే.

సాహిత్యంలోవెడ్డా మంచీ రెండూ వుంటాయి. మన విజ్ఞానాన్ని బట్టి విభజించుకోవాలి.

రచయితల శక్తిసామర్థ్యాలను కొలిచేది సాహిత్య ప్రామాణ్యాన్ని బట్టేకాని ఒక్క గురజాడను కొలవడం మహాకష్టం. ఆరుద్ర అన్నట్లు. గురజాడను మన కవిత్వంతో కొలవడం జ్వరాన్ని అడుగుబద్దతో కొలవడమే. జ్వరాన్ని కొలవాలంటే ప్రత్యేక యంత్రం, గురజాడ ప్రతిభను కొలవాలంటే ప్రత్యేక యంత్రం కావలసి వుంటాయి. గురజాడ సామర్థ్యాన్ని కొలిచేయంత్రం పుట్టలేదేమో?

పరిణామ సిద్ధాంతానికి డార్విన్ మూల పురుషుడు. ఆనాటి తాటాకులపై గంటంతో వ్రాసిన కవిత్వం యొక్క పరిణామ దశ యీనాడు కాగితాలపై పెన్‌తో వ్రాయడం. ఆనాటి రథం యొక్క పరిణామం యీనాటి మోటారుకారు. ఆనాటి గుఱ్ఱంయొక్క పరిణామం యీనాటి యింజన్. అల్లాగే ఆనాటి నన్నయ్య ఉత్పలమాలయొక్క పరిణామమే నేటి గేయం అని చెప్పసాహసిస్తున్నాను.

పద్యాల్లో రెండు రకాల రీతులు వున్నాయి. పద్యరీతులు, వచనరీతులు. గురజాడ కవిత్వం వచనరీతిలో వుంటుంది. రాయప్రోలు కవిత్వం పద్యరీతుల్లో వుంటుంది. గురజాడ జనుల హృదయంలో స్పందనచేసే కవిత్వంచేసారు. ఇక నేను ప్రజల భాషకు మరీ దగ్గరగాపోవాలని ప్రయత్నిస్తాను.

నన్నయ పద్యాల్లో సంగీత రీతి వుంటే తిక్కన కవిత్వంలో భండారవచనం వుంటుంది.

నా పద్యాలు నిరాడంబరంగా వుండాలని అభిలషిస్తాను. ఇల్లాంటి పద్యాలు మేము వ్రాయలేమా అని ఎవరైనా అంటే నాకు మహా ఆనందం. సాహిత్యంలో మహాకష్టసాధ్యమైనపని ఏదీ అంటే సులభంగా వ్రాయడమే. సినిమాలద్వారా ప్రజలకు దగ్గరగావుండే బాక్సాఫీస్‌హిట్‌కోసం కృషిచేయక తప్పదుకదా.

మనం నవలా రచనలలో వెనుకపడివున్నాం. అన్నిదేశాలవారూ ప్రజల సమగ్ర జీవితాన్ని చిత్రించే నందలపేజీల నవలలు వ్రాస్తూవుంటే మనవారు పట్టుమని పదిపేజీలు వ్రాయలేకపోతున్నారు. మనకృషి పెంపొందాలి.

విశ్వనాథ మహాప్రతిభావంతులే. వారు ప్రజలదగ్గరకురాలేకపోతున్నారు ప్రాచీనకాలపు మంచిని చూడడం వారికి అలవాటు. వారు మంచివారుగనుక చెడ్డను చూచలేకపోతున్నారు.

చైనా రచయితలు సమాజంలోని ప్రతివర్గంలోనూ ప్రవేశించి, వాస్థితిగతులను, మంచిచెడ్డలను అధ్యయనంచేసి వ్రాస్తామని చెప్పారు.

నాటక రచయిత రంగస్థలం పైనే ఉద్భవిస్తాడని అబ్బూరి చెప్పిన విషయం అక్షరాలా వాస్తవం. నాటక రంగ వరవడి గురజాడదే.

యాంత్రిక నాగరికత యొక్క సౌలభ్యంలో కళారూపాలు మారుతున్నాయి. రేడియో నాటికలు రంగంలోనికివచ్చాయి. నెలికిమాత్రమే వినిపించేటట్లు కంటికి పని తగలకుండా వుండేలా వ్రాసే నేర్పరితనం సాధించాలి.

ప్రతివాడు అభ్యుదయాన్ని కోరి వ్రాస్తాడు. అభివృద్ధి నిరోధకంగా వుండాలని ఎవరూ వ్రాయరు. అది అభివృద్ధికరమా? అభివృద్ధి నిరోధకమా యని ఆచరణలో తేలవలసిందే.

ఈనాడు రంగంలో వున్నది సహజీవనమా సర్వనాశనమా? అనేదే సమస్య. విశ్వంపక పోటీయా? ముందుకు తీసుకుపోయే సహకారమా? అనేదే సమస్య.

మనలో వస్యమృగాల పరస్పర హింసా సిద్ధాంతం పనికిరాదు. చీమల, తేనెటీగల సహకార సిద్ధాంతం, విధానం కావాలి. అదేమహాఉత్తమం.

సహకార విధానానికి దారితీసే ముందుకు తీసుకుపోయే విధానమే అభ్యుదయ విధానం. తద్వ్యతిరేకమైనది అభివృద్ధినిరోధకం."

11 వ తేదీ కళాప్రదర్శనలు

11 వ తేదీ రాత్రి జరిగిన కళాప్రదర్శనలసందర్భంలో శ్రీ వేములవాడ నాగరాజుగారు మయసభలో నిద్రోధన ఏకపాత్రాభినయం చేశారు.

ప్రేక్షకులు మళ్ళీ కోసుటచే శ్రీ పిచ్చిహరి బృందం రాత్రి మళ్లీ తమ నాదస్వరం వినిపించారు.

తెలంగాణానుంచి వచ్చిన యువ కళాకారుడు శ్రీవేణుమాధవ్ తెలుగు, హిందీ, యింగ్లీషు సినిమా నటకుల ధ్వన్యనుకరణ ప్రదర్శన యిచ్చారు. వివిధ రాజకీయ నాయకుల పాత్రలను, వాస్తవిక ప్రజాజీవితంలో వివిధ ఘట్టాల ధ్వన్యనుకరణతో సభికులను ముగ్ధులను చేశారు.

ఆఖరున తెనాలి క్రాంతికళాసమితి వారి మూకనాటిక మానవుడు ప్రదర్శించబడింది.

శ్రీ వావిళ్ళ వెంకటేశ్వర శాస్త్రిగారి మృతికి సంతాపం

అనేక అముద్రిత గ్రంథాలను ప్రకటించి ఆంధ్ర భాషకు అమూల్య సేవచేసిన శ్రీ వావిళ్ళ వెంకటేశ్వర శాస్త్రిగారి మృతికి సంతాపం వెలిబుచ్చుతూ సభలో తీర్మానించారు. సంతాప సూచకంగా సభవారు కొన్ని నిముషాలు మౌనం వహించారు. సభాధ్యక్షులు శ్రీ బందా కనకలింగేశ్వరరావుగారు వావిళ్ళవారి సాహిత్య సేవను ఉద్ఘాటించారు.

చైనా సాంస్కృతిక రాయబార వర్గంతో యిష్టాగోష్ఠి

చైనా సాంస్కృతిక రాయబార వర్గంవారు ఆంధ్ర రచయితలతో, కళాకారులతో యిష్టాగోష్ఠి సంభాషణలను జరిపారు.

చైనా సాహిత్యాన్నిగూర్చి యిటీవల జరుగుతున్న అభ్యుదయ పరిణామాలు వివరించారు. ముఖ్యంగా రచనకు సంబంధించినవంతవరకు ప్రాచీన సాహిత్యాన్ని ఎక్కువగాసమీకరించి అధ్యయనంచేయాలనీ, ప్రజాజీవితాన్ని సమగ్రంగా రచనలలో ప్రతిబింబింపచేయాలనీ యిదే చైనా రచయితలు నేడు చేస్తున్న ప్రయత్నమనీ వివరించారు. చైనాలో ఎక్కడికక్కడ రచయితల సంఘాలు ఏర్పడినవని తెలిపారు. మొత్తంమీదరచయితలుఇప్పటి పరిస్థితుల కనుగుణ్యంగా సమస్యలను రచయితలలోనికి తీసుకువస్తున్నారనీ వివరించారు.

ఇష్టాగోష్ఠిలో పాల్గొన్నవారిలో శ్రీ శ్రీ, అనిశెట్టి, తుమ్మల, బూదరాజు రాధాకృష్ణ, రమణారెడ్డి, సుంకర, సోమసుందర్, పాములపర్తి సదాశివరావు, భూమణబాబు గారున్నారు.

ఎన్నికలనాటి కసితో గ్రామోద్యోగులపై చర్య

కర్నూలుజిల్లా పత్తికొండ కరణం, మారెళ్ల పల్లెగ్రామ మునసబుల బర్తరఫ్

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, ఫిబ్రవరి 12

కర్నూలు జిల్లా 'పత్తికొండ కరణం శ్రీరాములుగారిని, గత ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థికై పున పనిచేశాడనే నేరమారోపించి రెవిన్యూ అధికారులు ఉద్యోగంనుండి తొలగించారు. ఇదే నేరం మోపి, పత్తికొండ తాలూకా మారెళ్లపల్లె గ్రామమునసుపు శ్రీ సుబ్బారెడ్డి గారిని ఉద్యోగంనుండి రెండేండ్లు సస్పెండ్ చేశారు. ఈ ఉత్తర్వులపై ఇద్దరూ కలెక్టరుకు అప్పీలుచేసుకొన్నట్లు తెలుస్తున్నది.

కరణం శ్రీ రాములుగారు జాతీయోద్యమంలో పాల్గొన్న దేశభక్తుడు. అందుకని 1942 లో బ్రిటిష్ ప్రభుత్వం వారిని ఉద్యోగంనుండి తొలగించింది. కాంగ్రెస్ అధికారంలోకివచ్చినతరువాత1946లో ప్రభుత్వం వారికి మళ్ళీ ఉద్యోగ మిచ్చింది. శ్రీ సుబ్బారెడ్డిగారినేరంవారు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి ఈశ్వరరెడ్డిగారికి మేనల్లుడు కావడమే.

నిజంగా ఒక పార్టీకోసం ఎన్నికలలో పనిచేసే ఉద్యోగ నిబంధనలను అతిక్రమించిన వారిపై చర్య తీసుకోవడమే ప్రభుత్వాధికారుల ఉద్దేశ్యమయితే తమ మేడలపై కాంగ్రెస్ జండాలు ఎగురవేసి కాంగ్రెస్ అభ్యర్థుల వెంట జీపులలో తిరిగి తమ పలుకుబడినంతా వినియోగించి ఓటర్లపై ఒత్తిడి తెచ్చిన గ్రామ మునసబులపైన కరణాలపైన ఇలాంటి చర్య ఎందుకు తీసుకోలేదని పరిశీలకు లడుగుతున్నారు. ఇలాంటి చర్యలద్వారా మళ్లా ఎన్నికలనాటి వైషమ్యాలను తిరగదోడడం ఎవరికీ శ్రేయస్కరం కాదని బహుశా ఎవరి ఒత్తిడివల్లనో క్రింది అధికారులు జారీచేసిన ఈ ఉత్తర్వులు రద్దుచేయగలరని అభిజ్ఞులభావన.

ఏమైతేనేమి ఈ ఉత్తర్వులు తాలూకా రాజకీయ వర్గాలలో కొంత అలజడి కలిగించడమేకాక చాలా మంది నిరసనకు గురి అయినవి.

బర్మాకు వస్త్రములు సరఫరా చేయడానికై బర్మా, అమెరికా, పశ్చిమజర్మనీల మధ్య ఒప్పందం కుదిరింది.

కళాకేంద్రంలోని విద్యార్థినులు బి. ప్రమీల, ఎమ్. శాంతిగార్లుకూడా తమ చిత్రాలను ప్రదర్శించారు.

ఆంధ్ర కళాకారుల చిత్రాలతో బాటు చైనా ప్రముఖ చిత్రకారుల కళాఖండాలు, సోవియట్ ప్రజా జీవితాన్ని చిత్రించే ఛాయాచిత్రాలు కూడా ఉన్నాయి. ఈ ప్రదర్శనం చూడడానికి వేలాదిగా ప్రజలు వస్తున్నారు.

వ్యాయామ ప్రదర్శనలు

బరువు నెత్తుటలోను, శరీర సౌష్టవ ప్రదర్శనలోను ప్రఖ్యాతిగన్న శ్రీ కామినేని ఈశ్వరరావుగారు మహాసభ సందర్భంలో యిచ్చిన ప్రదర్శనలు ఎంతో ఉత్తేజకరంగా ఉన్నాయి.

ముందుగా శ్రీ కొల్లి రంగదాసుగారి శిష్యులు శ్రీ రాజారావుగారు ఆసనాలు ప్రదర్శించారు. తరువాత శ్రీ ఈశ్వరరావుగారు తమ ప్రావీణ్యాన్ని ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శనచూసి ఉత్సాహితులైనప్రేక్షకులు ప్రతినిధులు ప్రపంచ పోటీలలో పాల్గొనగల శ్రీ ఈశ్వరరావుగారికి పోటాపోటీలుగా బహుమతులు యిచ్చారు. అక్కడికక్కడ సుమారు 623/- రు. వైగా వచ్చాయి.

విజయవాడ శాంతి కళాకేంద్రం వారు శ్రీ ఈశ్వరరావుగారికి ఒక చిత్రాన్ని బహూకరించారు. శంకర్ సంజీవి సోదర చిత్రకారులు రచించిన ఈచిత్రాన్ని వేలంవేసగావచ్చిన మొత్తాన్ని శ్రీ ఈశ్వరరావుగారికి బహూకరించారు. సన్మానానికి శ్రీ ఈశ్వరరావుగారు కృతజ్ఞత తెలిపారు.

తరువాత శ్రీ నటరాజ రామకృష్ణ ఆహార్య నృత్యం, ప్రచార నృత్యం, సాంస్కృతికనృత్యం, జానపదనృత్యం, ఆదివాసి నృత్యం మొదలైన నృత్యాల గూర్చి ఉపన్యసించారు.

శ్రీ వేణుగానాయక బృందంవారు, శ్రీ మానవ పెద్దె సత్యం, శ్రీమతి సత్యవతి గార్లు గానసభ చేశారు.

అంధ్ర పరిశ్రమలు

(1 వ పేజీ తరవాయి)

కేటాయించబడలేదనే విషయం పాఠకులకు తెలుసు.

సిమెంటు, పంచదార ఫ్యాక్టరీల వంటి కొన్ని చిన్న పరిశ్రమలు తప్ప వచ్చే 5 ఏండ్లలో ఆంధ్రలో వ్యక్తులు గాని, సహకార పద్ధతిపైనగాని, రాష్ట్ర ప్రభుత్వంగాని స్థాపించనున్న ఫ్యాక్టరీలు చాలాస్వల్పం. సెల సెలా రాష్ట్రంలోని పారిశ్రామికోత్పత్తిని సమీక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసే ప్రకటనలను బట్టి ఆంధ్ర పరిశ్రమల స్థాయి అర్థమవుతుంది. "పెద్ద పరిశ్రమలు" (మేజర్ ఇండస్ట్రీస్), అనే విభాగం క్రింద ఈ ప్రకటనలో పేర్కొనబడే పరిశ్రమలివి: జూట్, చక్కెర, వనస్పతి, పొగాకు, సిమెంటు, నూలు, కాగితపరిశ్రమలు. చిన్న పరిశ్రమలనే శీర్షికక్రింది బోన్‌మిల్స్, టానింగ్, సబ్బు, నూనె, సిరామిక్స్, సాంకేతిక పరికరాలు, మందులు, వ్యవసాయ పరికరాలు, ఇనుపపెట్టెలు వగైరా. ఇవికూడ విస్తారంగాలేవు. వనస్పతి పరిశ్రమఅంటే, కర్నూలు తాడేపల్లెల్లోవున్న రెండు ఫ్యాక్టరీలే. అదేవిధంగా ఒక్కొక్క పరిశ్రమకు సంబంధించిన ఫ్యాక్టరీలు ఒకటిరెండు లోపు అంతకుమించిలేవని ఇవికూడ చిన్నఫ్యాక్టరీలేనని సమీక్షవల్ల వ్యక్తమవుతూన్నది. ఉదాహరణకు సబ్బు పరిశ్రమక్రింద పేర్కొనబడిన "వసంత సోప్‌వర్క్స్"లో నెలలో దాదాపు 6 టన్నుల సబ్బుమాత్రమే ఉత్పత్తిచేశారు.

"పెద్ద పరిశ్రమల" జాబితాలో చేర్చబడిన నూలు మిల్లులు తయారు చేస్తున్నది నెలకు కొన్ని వందల బేళ్ల నూలు మాత్రమే. ఆదోని, గుంతకల్లు, నంబూరు, పందలపాకలో ఉన్న 4 మిల్లులూ కలిసినా 2 వేలమంది కూలీలను నియమించడం లేదు.

మన పరిశ్రమలస్థితి గతులను సూచించే మరొక విషయం ఇక్కడ ప్రస్తావించడం అవసరం. పరిశ్రమలకు ఋణసహాయం చేయడానికై నెలకొల్పబడిన ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక సంస్థకు 20 వేలకు పైబడిన దరఖాస్తుల నన్నిటిని పంపించాలని ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆర్థికసంస్థ మంజూరు చేయవలసిన ఋణాల కనిష్ఠ పరిమితి ఇంత తక్కువ నిర్ణయించడానికి కారణం పరిశ్రమల యజమానులనుండి వచ్చే దరఖాస్తులలో చాలా భాగం రు 50 వేలకు మించి ఉండడం లేదని ప్రభుత్వం వెల్లడించింది.

వీటన్నిటివల్ల నష్టమవుతున్న విషయం ఆంధ్రరాష్ట్రం పారిశ్రామికంగా వెనుకబడి ఉన్నదనేదే కాదు. ప్రస్తుతమున్న పరిశ్రమల విస్తరణకు గాని, కొత్తపరిశ్రమల స్థాపనకుగాని చెప్పదగినంతగా ఎవరూ పూనుకోవడంలేదు.

ఈపరిస్థితులలోఆంధ్రదేశపారిశ్రామికాభివృద్ధికిగల మార్గం ఒక్కటే. ప్రభుత్వమే పరిశ్రమలను స్థాపించడానికి పూనుకోవాలి. ఈ దృష్టితో మాచి సప్పుడు కేంద్రంప్రభుత్వం నెలకొల్పబోయే భారీ పరిశ్రమలలో కొన్నింటిని ఆంధ్రలో నెలకొల్పవలసిన అవసరమైతే స్పష్టమవుతుంది. రాష్ట్ర ప్రభుత్వంయొక్క తాపైకాని లేక సహకారపద్ధతిపైగాని పరిశ్రమలు నెలకొల్పవలసి ఉన్నదనేది వేరే చెప్పవలసినపనిలేదు.

దక్షిణాదిన ప్రజాసభ సమావేశం

ఒక సభ్యుని సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12.

ఉత్తర దక్షిణ భారతాలకు సన్నిహితసంబంధాలు కలిగించడంకోసం ప్రజాసభ సమావేశాన్ని ఏడాదికొకసారి దక్షిణాన జరపాలని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఖూబ్‌చంద్ సోధియా ప్రజాసభలో ప్రతిపాదించనున్నారు. ప్రజాసభ బడ్జెట్ సమావేశం ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభమౌతుంది.

ఉరుములు-మెరుములు

"భాషారాష్ట్రాలపై కాంగ్రెసు వైఖరి మార్పుకు పంత్, ఆజాద్ల సమర్థన."

"స్వాతంత్ర సాధనకు ముందు చెప్పిన మాటలు ఇపుడు ఆచరణయోగ్యం కావట"!!

[అమృతసర్ నిర్ణయాలపై ఒకశిష్టిక]

'ఏరుదాటాక తెప్ప తగులబెట్టి' నట్లుగా వుంది. తిరిగి దాటవలసిన అవుసర ముంటుందనే సత్యాన్ని గుర్తుంచుకోవడం మంచిది.

♦ ♦ ♦

"బలప్రయోగంతో ప్రభుత్వ నిర్ణయాలను మార్చించడం అసాధ్యమని స్పష్టీకరణ" [మరో శిష్టిక].

ముప్పది సంవత్సరాల చరిత్రగతిని కోట్ల కొలదీ ప్రజల అభీష్టాన్ని ఒక్క కలం పోటుతో తుడిచివేయడం ఎంత గొప్పవారికైన చేతగాదని తెలిసికోవడం తెలివిగలవారి లక్షణం!

♦ ♦ ♦

"మీరుగొప్పవాస్తవబలవంతులయితే అలాగేవుండండి! కాని అంతమాత్రం చేత ఇతరులపై పెత్తనం చేయాలని ప్రయత్నించకండి. మీరు నిజంగా బొన్నత్యం గలవారైతే, అందరికంటే పొడుగాటి మనిషిని దూరాన్నుంచి చూడగలిగినట్లే, మీ గొప్పతనాన్ని అందరూ గుర్తించ గలుగుతారు!"

[అమృతసర్‌లో నెహ్రూ సుభాషితం]

ఈ గొప్పమాటలను నెహ్రూ పండితులు ఎల్లప్పుడూ గుర్తుంచుకుని వ్యవహరించుకూ వుంటే ఎంతగొప్పగా వుంటుంది?

♦ ♦ ♦

"కాంగ్రెసుసంస్థ సాష్టవమే దేశస్వాతంత్ర్యానికి చిహ్నం"

[శ్రీ జవిశెవరావు ఉవాచ]

తన ఇల్లు నిండితే పూరందరికదుపు నిండినట్లు అంటే సత్యం!

♦ ♦ ♦

"కాంగ్రెసు మహాసభ కొనుక నిర్మించబడిన అవరణలో నాలుగవ వంతైనా నిండనంటున్న, జనసమ్మర్దాన్ని సద్దడానికి తయారుగా వుంచుకొనివున్న వందలకొలది పోలీసులు, కాంగ్రెసు వాలంటీర్లు ఆశ్చర్యపోయారు."

(మహీద్‌నగర్ నుండి ఒక వార్త)

భాషారాష్ట్రాలను నిర్మించుతామని ముప్పదేళ్లుగా చేస్తున్న వాగ్దానాలకు ఎగనాం పెట్టేందుకు కాంగ్రెసు నాయకత్వం చేస్తున్న పన్నాగాలకు పంజాబ్ ప్రజల సమాధానమది. పోలీసులకు విభ్రాంతి కలుగచ్చుగాని, తమ వాగ్దానాలకు కట్టుబడి వుండాలని కోరే ప్రజాసేవకులైన కాంగ్రెసువారు ఆశ్చర్యపడవలసిన విషయం ఏమీలేదు!! ప్రజాభీష్టాన్ని గౌరవించి, భాషారాష్ట్రాల నిర్మాణాన్ని పూర్తిచేయాలని కాంగ్రెసు నాయకత్వంపై ఒత్తిడి చేయాలసిన అవుసరాన్ని కూడ ఈఘటన గుర్తుచేస్తుంది!!

♦ ♦ ♦

"అమృతసర్‌లో కత్తుల కళాకారుల పోటీలేగింపు."

"పరమాణు యుగంలో విచిత్రతమాషా అని శ్రీ నెహ్రూ వివరణ."

[ఒక శిష్టిక]

కాంగ్రెసు పూటేగింపుకంటే గొప్పగాజరిగిన అకాలీలపూటేగింపును, కాంగ్రెసు మహాసభ సమీకరణకంటే పెద్ద సమీకరణ చేసిన అకాలీల మహాసభను గురించి ఆక్షేపించుతున్న నెహ్రూపండితులు తారతమ్యానికిమూలకారణంగ్రహించినట్లు కన్పించదు. లక్షల ప్రజలను సమీకరణచేయడం కేవలం "తమాషా" అనుకోవడం సరికాదు. పంజాబీప్రజల జాతీయవాంఛను ప్రతిబింబమే ప్రజా సమీకరణ అని తెలుసుకుంటే భాషారాష్ట్రాల నిర్మాణానుసరం గ్రహించగలుగుతారు.

♦ ♦ ♦

"ఇతర పక్షాల ఉమ్మడి చర్యలలో పాల్గొనరాదు."

"కాంగ్రెసువారికి ఆదేశం."

[సురోక శిష్టిక]

దీనినే పూర్తి ఒంటెత్తు పోకడం అంటారు. అందరితో కలసి ప్రజాసేవ చేయాలనిగాని తమ దుష్టగుణమును గుర్తించుకుని గిరిలో కూర్చుంటే క్రమంగా ప్రజానీకంనుంచి దూరమవుతారు. అధికారంలో వున్నాముగదా ఇతర పక్షాలతో సహకరించ కూడదనుకుంటే, రేపటికు తెలియకుండానే కాళ్ల క్రింద నేలజారిపోతుంది. "నన్ను ముట్టుకోకు నా మాలకాకి" అన్న వారెవరూ ఎన్నడూ క్షేమంగలేరు"

♦ ♦ ♦

"బాగ్దాద్ పైనికకూటమి భారత భద్రతకు ముప్పు"

"మౌనం వహించ వీలులేదని శ్రీ నెహ్రూ హెచ్చరిక"

[సురోక శిష్టిక]

ఇలాంటి దేశభద్రతకు, జాతీయ క్షేమానికి సంబంధించిన సమస్యలలో అన్నిపక్షాల సహకారం ప్రభుత్వానికి అవుసరంగదా! అందుకనా ప్రభుత్వాధికారంలోవున్న కాంగ్రెస్ పార్టీ అన్ని పక్షాలతోను చేతులు కలిపి పనిచేయకతప్పదు. ఒంటెత్తు పోకడ దేశక్షేమానికే విరుద్ధం. కాగా దేశభద్రతకు ముప్పుతెచ్చే పైనికకూటాలను ఎదుర్కొనడంలో అన్ని పక్షాల సహకారం అర్థించడం అవుసరం.

సినిమా

11 వ తేదీ కళాప్రదర్శనలు

11 వ తేదీ రాత్రి జరిగిన కళాప్రదర్శనలసందర్భంలో శ్రీ వేములవాడ నాగరాజుగారు మయసభలో నిద్రోధన ఏకపాత్రాభినయం చేశారు.

ప్రేక్షకులు మళ్ళీ కోసుటచే శ్రీ పిచ్చిహరి బృందం రాత్రి మళ్లీ తమ నాదస్వరం వినిపించారు.

తెలంగాణానుంచి వచ్చిన యువ కళాకారుడు శ్రీవేణుమాధవ్ తెలుగు, హిందీ, యింగ్లీషు సినిమా నటకుల ధ్వన్యనుకరణ ప్రదర్శన యిచ్చారు. వివిధ రాజకీయ నాయకుల పాత్రలను, వాస్తవిక ప్రజాజీవితంలో వివిధ ఘట్టాల ధ్వన్యనుకరణతో సభికులను ముగ్ధులను చేశారు.

ఆఖరున తెనాలి క్రాంతికళాసమితి వారి మూకనాటిక మానవుడు ప్రదర్శించబడింది.

చిత్రకళా ప్రదర్శనం

మహాసభ సందర్భంలో ఏర్పాటు చేసిన చిత్రకళా ప్రదర్శనలో సుప్రసిద్ధ ఆంధ్ర చిత్రకారుల, యువచిత్రకారుల చిత్రాలనేకం ఉన్నాయి.

జామెట్ల రామరాయ ఆర్ట్ సొసైటీ వారి చిత్రాలు 25 ఉన్నాయి. అందులో శ్రీ వనదా వెంకటరత్నం శ్రీమతి దాసెట్ల సర్వవాణి, ఎమ్. శీతారామాచార్యులు, కె. పార్వతీశం, ఎమ్. రాజాగౌడ్, ఎస్. హరిశ్చంద్రశర్మ వై. వెంకటేశ్వరరావుగార్ల చిత్రాలున్నాయి.

శ్రీ కె. వి. కొండలరావుగారి పిల్లికి ప్రాతఃకాలం, కన్యాదానంతరం, అక్షరాలు, దుడుమా జలపాతం

ఉప్పులూరు ప్రాంత ప్రజల సమస్యలు

కర్నూలులో మంత్రులకు నివేదన

కర్నూలు, ఫిబ్రవరి 12

శాసన సభ్యుడు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు, కృష్ణాజిల్లా ఉప్పులూరు పంచాయితీ అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. సుందరరావుగార్లు యీ నెల 3, 4 తేదీలలో కర్నూలులో ఆయా శాఖలకు చెందిన మంత్రులను కలుసుకొని, ఉప్పులూరు, తెన్నేరు, కోమటిగుంట, మంతెన ప్రజలకు సంబంధించిన సమస్యలపై మేమోలు గా వినతి పత్రాలు సమర్పించారు.

ఉప్పులూరు శివారు కొత్తూరు ఆది ఆంధ్రులపేటలోనివారు ఇరవై సంవత్సరాలనుంచి అనుభవిస్తున్న ఇళ్లస్థలాలకు పట్టాలివ్వడంలో జాప్యం చేయకూడదని, ఉన్న ఆక్రమణలను ఆలా గే వుంచి, ప్లానుతయారు చేయించి పట్టాలు ఇప్పించాలని కోరారు.

పంచాయితీ ధనంతో ఉప్పులూరు గ్రామంలో వెంటనే ఆస్పత్రి తెరవడానికి, పశువుల ఆస్పత్రికి రు. 250, ప్రసూతి శిశు పోషణాలయానికి రు. 60 లం ఖర్చు చేయడానికి అనుమతి ఇప్పించాలన్నారు. ఉప్పులూరులో కొత్తగా ఏర్పాటుచేస్తున్న కాలనీకి రెండునూతులు, పార్కు, స్కూలు ఏర్పాటుచేయాలని, కాలనీనుండి రావడానికి వన్నేరుపైన వంతెనకట్టాలని కోరారు. గ్రామంలో ఇళ్లు లేని పేదలు అనేకమంది వున్నారనీ, అన్ని కులాలవారిని కలిపి మరొకకొత్తకాలనీ ఏర్పాటుచేయాలన్నారు. లోగడ ఇళ్ల స్థలాలు ఇచ్చినవారికి ఇళ్లుకట్టుకోడానికై డబ్బు మంజూరు చేయాలని కోరారు.

తెన్నేరు, కోమటిగుంట గ్రామాలకు వెంటనే రిక్షాజుడు ఎట్టిపేటతో విద్యుచ్ఛక్తి సప్లయిచేయాలని, ఉప్పులూరు విషయం పూర్తికాగానే మంతెన గ్రామానికి పని ప్రారంభించేట్లు చేయాలని విజ్ఞప్తిచేశారు. కోమటిగుంటలో పేద హరిజనులు 59 మంది 1954 లో ఇళ్ళ స్థలాలకోసం అర్జీ పెట్టుకొన్నారని, ఇంతవరకు రాలేదని, ఈ విషయంలో కలుగజేసుకోవాలని కోరారు.

జిల్లా అధికారులకు వ్రాసి అన్ని విషయాలలోను న్యాయం కలుగజేస్తామని మంత్రులు సమాధానమిచ్చారు.

దక్షిణాదివారు ఉత్తరాంధ్రం నుండి హిందీని స్వీకరిస్తే ఉత్తరాదివారు దక్షిణంనుండి కాఫీని స్వీకరించాలని శ్రీమతి కుట్టిమాలుఅమ్మ కాంగ్రెసు మహాసభలో అన్నారు.

ఎన్. జి. ఓ.ల ప్రతినిధికి స్థానం

అసెంబ్లీలో కేటాయించాలని గన్నవరం సభ విజ్ఞప్తి

గన్నవరం, ఫిబ్రవరి 10

రాష్ట్ర అసెంబ్లీలో ఎన్. జి. ఓ.ల ప్రతినిధికి ప్రత్యేకంగా ఒక స్థానం కేటాయించాలని, అందుకోసం ప్రభుత్వోద్యోగుల నియోజకవర్గం అంటూ పుట్టించాలని గన్నవరం తాలూకా ఎన్. జి. ఓ. ల సాంవత్సరిక మహాసభలో తీర్మానించారు.

ఈసభ గన్నవరం హైస్కూలు ఆవరణలో ఈ నెల 5 వ తేదీన జరిగింది. రాష్ట్ర ఎన్. జి. ఓ. ల సంఘ ఉపాధ్యక్షులు శ్రీ జె. బి. రాజారావుగారు అధ్యక్షతవహించారు.

ఉదయం రాయనగర్‌లో ఎన్. జి. ఓ. ల లఫ్ఫుకు ప్రారంభోత్సవం జరిగింది. మధ్యాహ్నం 3 గంటలకు ఫ్రీకటి ప్రాతిలు పోవాలంటే వైర్యంగా పోరాడాలి' 'పని బరువు తగ్గాలంటే నిబ్బంది ఎక్కువకావాలి' మున్నగు నినాదాలిస్తూ ఊరేగింపు జరిపారు.

ప్రతినిధులకు గన్నవరం తహశీల్దారు శ్రీ జి. కోటేశ్వరరావుగారుస్వాగతం చెప్పారు. నూజివీడు రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ కె. వేణుమంతరావుగారు సభను ప్రారంభించారు.

సభాధ్యక్షులు తన ప్రసంగంలో ఎన్. జి. ఓ. పరిస్థితి చాల దయనీయంగా వుందన్నారు. ఇప్పటి పరిస్థితిని ఇక సెంతమాత్రమూ కొనసాగనివ్వరాదన్నారు. ఎన్. జి. ఓ. లనే వాదం మరింత సంకుచిత రాష్ట్ర తత్వమనీ, ఉద్యోగాలు, విద్య, పరిపాలనా రంగాలలో ఇది తల ఎత్తుతోందనీ, స్వార్థ ప్రయోజనాలకొరకే ఈ వీనీకరణ తలపెట్టారనీ తీర్మానంలో పేర్కొన్నారు.

ప్రజాభిప్రాయప్రకటనలో కొన్ని పత్రికలు అవలంబిస్తున్న పాక్షిక వైఖరిని నిరసించారు.

"ప్రత్యక్ష చర్యకు పూనుకోవద్దు"

సంయుక్త మహారాష్ట్ర సమితి వారికి శ్రీ దేవ్ విజ్ఞప్తి

పూనా, ఫిబ్రవరి 12

బొంబాయి నగరంతో కూడిన సంయుక్త మహారాష్ట్ర సాధనకు ప్రత్యక్షచర్యకు పూనుకోవలదని ఇటీవల ఏర్పడిన సంయుక్త మహారాష్ట్ర సమితి నాయకులకు శ్రీ శంకర్‌రావు దేవ్ విజ్ఞప్తిచేశారు. శాంతియుత మార్గాలద్వారానే లక్ష్యాన్ని సాధించాలన్నారు.

పదకొండు రోజుల ఉపవాసం ముగించిన సందర్భంలో శ్రీ శంకర్‌రావు దేవ్‌ను అభినందించడానికి నిన్నరాత్రి పూనాలో బహిరంగ సభ జరిగింది. ఈ సభలో శ్రీదేవ్ మాట్లాడుతూ, వివిధభాషా వర్గాల మధ్య శాంతి సౌభ్రాతృత్వాలు నెలకొల్పడానికి తాను కృషిచేయదలచానన్నారు. అందుకు సంబంధించిన ప్రజలను సంప్రతించిన మీదటే, బొంబాయిపై కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయం తీసుకున్నదన్న నెహ్రూ ప్రకటనను ప్రస్తావించి, అది పాక్షిక సత్యమన్నారు.

"బొంబాయిని మహారాష్ట్రలో ఎప్పుడు ఎలా కలపాలి అనే విషయంపై నిర్ణయం తీసుకునేలోగా బొంబాయిని "తాత్కాలికంగా మాత్రమే" కేంద్ర పాలితం చెయ్యవచ్చునని మహారాష్ట్ర నాయకులు అభిప్రాయపడ్డానికి సూచించారు. బొంబాయి మహారాష్ట్రలో అంతర్భాగమనే విషయాన్ని అంగీకరిస్తున్నందున యీ ఏర్పాటు తమకు ఆమోదకరమని వారు చెప్పారు.

కాని ప్రధాని నెహ్రూ జనవరి 16 వ బొంబాయిపై నిర్ణయాన్ని ప్రకటించేటపుడు, మహారాష్ట్రలో దాని విలీనానికి వ్యవధినిగాని, పద్ధతినిగాని సూచించలేదు. ఈ విషయంలో వివరణ కోరడానికి ప్రధానిని, ఆయన సహచరులను కలుసుకోవాలని సంకల్పించాను. కాని బొంబాయిలో జరిగిన అల్లర్లవల్ల అది సాధ్యపడలేదు."

ప్రస్తుత పరిస్థితులలో ద్విభాషా, బహుభాషా బొంబాయి రాష్ట్ర నిర్మాణం వివిధ వర్గాలమధ్య సుహృద్భావాన్ని కలిగించదని శ్రీ దేవ్ అన్నారు.

బొంబాయి నగరాన్ని కేంద్ర పాలితప్రాంతం చెయ్యడంవల్ల మరాఠా పక్షవాదు పరవుల్లో వుంటారని భావించడం తప్పనీ, అలాంటివారికి రాజ్యాంగ ఇచ్చే హక్కులుంటాయని శ్రీ దేవ్ అన్నారు. అలా చేసినట్లయితే ప్రజాస్వామ్యానికి విఘాతం వుంటుందన్నారు. డాక్టర్ కాటజూ సభకు అధ్యక్షత వహించారు.

ఇండ్లుకొలుతుంటే వాసాలు దోచుకునే "హరిజన సేవ"

మధిర తాలూకా కాంగ్రెసు కార్యదర్శి దురాగతం

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 9

మధిర తాలూకా మీనవోలులో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదం వల్ల ఇండ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం ఇచ్చిన సహాయం తమ చలవవల్లనే వచ్చిందని చెప్పి జాతీయవర్గ మధిర తాలూకా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ నీరాంజనేయశాస్త్రి రు 50 లు కాజేసిన ఉదంతం ఇప్పుడు వెల్లడైంది.

ఇటీవల మీనవోలు గ్రామ హరిజనవాడలోని 70 ఇండ్లు పరశురామ ప్రీతి అయాయి. గ్రామస్థులు రెండు పుట్ల జొన్నలు పాత వస్త్రాలు, ఇచ్చి బాధితులనుఆదుకొన్నారు. ప్రభుత్వం కూడ రు. 300/- సాయం చేసింది. ఈ ముత్తాన్ని రెవెన్యూ ఇన్‌స్పెక్టరు ఈ నెల 4 వ తేదీన సక్రమంగా పంచారు కూడ.

ఇలా ఉండగా శ్రీనీరాంజనేయశాస్త్రి ఇదంతా తనచేతి చలవేనని ఎల్లారెడ్డి అనే ఆయన సహాయంతో హరిజనులను మోసగించి రు 50/- లు జేబులో వేసుకున్నాడు. కాంగ్రెసు నాయకుని "హరిజనసేవ" చూచి ప్రజలు అసహ్యించుకుంటున్నారు. (వి. వి)

లక్షెట్టిపేట తాలూకా పంచాయితీ బోర్డుల ఎన్నికల్లోగోల్‌మాల్

నామినేషన్ల తేదీలు ప్రకటించకుండా ఎన్నికఫలితాల ప్రకటన

లక్షెట్టిపేట, ఫిబ్రవరి 8

ఆదిలాబాదుజిల్లా లక్షెట్టిపేట తాలూకాలోని రాపల్లి, వెంకట్రావుపేట, జెడ్పీపల్లి మొదలగు గ్రామాల్లో నామినేషన్లు దాఖలుచేసే తేదీని ప్రకటించకుండానే పటేలు - పట్వారీలు ఒకానొక తేదీన పోటీ లేకుండా ఎన్నికైన అభ్యర్థులపేర్లను ప్రకటించి అబ్బటి ప్రజలను ఆశ్చర్యచకితులను జేశారు.

ఈ గ్రామాల్లో ఇతర పక్షాల తరపున పోటీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకొని నామినేషన్లు దాఖలు చేసే తేదీకోసం ఎదురుచూస్తున్నారు. వీరు ప్రభుత్వ అధికారులను వివరాలు అడిగారు. తమకింకా పైనుంచి ఉత్తర్వులు చేరనట్లు ప్రకటిస్తూ వచ్చారు. ఇదిలా ఉండగానే ఒకానొక రోజున ఫలానా గ్రామపంచాయితీలకు ఫలానా, ఫలానా వారు పోటీలేకుండా ఎన్నికైనట్లు ప్రకటించారు.

ఈ ఎన్నికలు రద్దుచేసి న్యాయసమ్మతంగా ప్రజాస్వామ్య సూత్రాలపై తిరిగి ఎన్నికలు జరిపించాలని ఇటీవల సమావేశమైన తాలూకా కమ్యూనిస్టు కమిటీ తీర్మానించింది. ఇదే విషయం గా ఆయా గ్రామాల ప్రజలు పై అధికారులకు విజ్ఞాపనలు కూడా పంపుకున్నారు. (వి. వి.)

నిజామాబాద్ జిల్లా కమ్యూనిస్టు మహాసభ వాయిదా

నిజామాబాదు, ఫిబ్రవరి 8

నిజామాబాదుజిల్లా కమ్యూనిస్టు పార్టీ మహాసభ ఈ నెలలో నాగిళ్ళ వచ్చే నెలలో జరుపనిశ్చయించినట్లు జిల్లా కమ్యూనిస్టుకార్యదర్శి శ్రీ మదన్ లాల్ గారు ప్రకటించారు.

మానుకోట పంచాయితీ డివిజనులో ఎన్నికలు

మానుకోట, ఫిబ్రవరి 8

వరంగలుజిల్లా మానుకోటడివిజనులో పంచాయితీబోర్డు ఎన్నికలు ఈ క్రింది తేదీల్లో జరుగుతాయి.

మానుకోటతాలూకా: చిల్లంచర్ల; మానుకులగూడెం; మాటేరుపంచాయితీలకు మార్చి 15 వ తేదీన, జయ్యారం; గూడూరు; ముంగిమడుగు గ్రామాల్లో పోలింగు మార్చి 17 వ తేదీన, ముంగిమడుగు; వెన్నారం; మర్లేల పంచాయితీ బోర్డులకు మార్చి 19 వ తేదీన ఎన్నికలు జరుగుతాయి.

ములుగుతాలూకా:—మార్చి 5 వ తేదీన బండపల్లి; బుద్ధారం; ఇంపల్ల; పత్తిపల్లిగ్రామాల్లో, మర్నాడు మదనపల్లి, గోవిందరావుపేట గ్రామాల్లో, 9 వ తేదీన లక్ష్మీదేవిపేట; పెద్దాపురం; చెల్పూరు; ధర్మారావుపేట గ్రామాల్లో 12 వ తేదీన చేరుపల్లి; పద్మారు గ్రామాల్లో పోలింగు జరుగుతుంది.

పాఖాల తాలూకా: ఈ నెల 20 వ తేదీన కోనాపురంలో; 22 వ తేదీన అప్పలరావుపేట, రేగ్లవాకగ్రామాల్లో, 24 వ తేదీన లక్ష్మీపురం పొనకట్లు, తొగర్రాయి గ్రామాల్లో, 27 వ తేదీన తిమ్మంపేట, మహమ్మదాపురం, నల్లబల్లి గ్రామాల్లో పోలింగు జరుగుతుంది. అమనాబాద, పాపాయిపేట, దీక్షకుంట మద్దాంపురంగ్రామ పంచాయితీబోర్డుల ఎన్నికల తేదీలు తెలియలేదు. (వి. వి)

డోర్నకల్ చేనేతసహకార సంఘాధ్యక్షుని అనుచితచర్య

ఎన్నికలు జరిపించేందుకు విముఖత

డోర్నకల్, ఫిబ్రవరి 9

వరంగలుజిల్లా డోర్నకల్ చేనేత సహకారసంఘ కోశాధిపతి శ్రీ కొదుమూరి రాములు, కార్యవర్గసభ్యులు శ్రీ సూర్గం వరదయ్య, రాడోలు పంచాయితీబోర్డు అధ్యక్షులు శ్రీ దాసరి వెంకటరామయ్యగారలు ఈ క్రిందివిధంగా ప్రకటిస్తున్నారు.

డోర్నకల్ చేనేతసహకార సంఘ ఎన్నికలు సత్వరమే జరిపించాలని కొంతకాలము నుండి పారిశ్రామికులు తీవ్ర ఆందోళన చేస్తున్నారు. రెండు సార్లు కార్యవర్గంకూడ వెంటనే ఎన్నికలు జరిపించాలని ఏకగ్రీవముగా తీర్మానించినది. సహకార శాఖాధికార్లుకూడా మహాసభ జరుపుటకుఆదేశించినారు. కాని కార్యదర్శి శ్రీ అనుమాల లక్ష్మయ్య తన సేలాలు బయటపడునని ఎన్నికలు జరపకుండా తీవ్ర ప్రయత్నాలు చేస్తూ ప్రభుత్వ ఆజ్ఞలను, కార్యవర్గ తీర్మానములను ఖాతరుచేయక పారిశ్రామికుల అభీష్టమునకు విరుద్ధముగా ప్రవర్తించుచున్నాడు.

అందుచేత యీ విషయమై చర్చించి అవసర కార్యక్రమమును నిర్ణయించుటకు రాజోలు గ్రామములో ఈ నెల 15 వ తేదీ పగలు 2 గం॥ ఈ సహకార సంఘానికి చెందిన పారిశ్రామికుల సదస్సు ఏర్పాటు చేయబడింది.

కావున వాటా దారులు అందరు పాల్గొని సదస్సును జయప్రదము చేయాలని కోరుచున్నాము.

నాటకము లు, నాటికల పోటీలు

బళ్ళారి రాఘవ నాటకోత్సవ సందర్భంలో

విజయనగరం, ఫిబ్రవరి 9

విజయనగరంలోని రాఘవ నాటకోత్సవసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వేదుల జగన్నాథరావుగారిలా ప్రకటిస్తున్నారు:

నాట్యకళా ప్రపూర్ణ బళ్ళారి రాఘవ నాటకోత్సవ సమితి వారి నాటకోత్సవములు విజయనగరంలో 1956 ఏప్రిల్ 16 వ తేదీనుండి 21 వ తేదీ వరకు జరుగును. ఆ సందర్భమున నాటకములలోను, నాటికలలోను పోటీలు జరుగును.

నాటకాలకు, నాటికలకు పారితోషికములు, ప్రోత్సాహకబహుమతులు, పతకములు, కీర్తి పత్రములు, కేటగిరీలు జరుగును. పేరిందీ లోను, సంస్కృతిలోను నాటకి నాటికలకు ప్రత్యేక బహుమతులు గలవు.

పోటీలకు పంపు తమ పనులను మార్చి 25 వ తేదీలోగా సంస్థ కలదు. ఏప్రిల్ 5 వ తేదీలోగా సరి కలవు జరుగును. యానాంధ్రులోని నటీనటులు పాల్గొనవలసినదిగా విజ్ఞప్తి. పూర్తి వివరములను కార్యదర్శివలన తెలుసుకొనగలరు.

"ఆర్టిస్టుల సంఘాలు" అనే పేరుతో, జార్యోపాంకనాల విధానాలను కొనసాగించేందుకు, నాటి సభ్యులపై అనేకమంది దక్షిణ రాష్ట్రాలలో కార్మిక సంఘాలు ఏర్పడినవి.

'కనీసరేట్లకు చేపలు కొనిపించాలి'

రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సంఘ కార్యదర్శి విజ్ఞప్తి

నర్సాపురం, ఫిబ్రవరి 10

కనీస రేట్లకు చేపలను ఖరీదు చేయించి, ఇతర ప్రదేశాలకు ఎగుమతి చేయించాలని ఫిషరీస్ డైరెక్టరువద్దకారా అధికారులను కోరుతూ ఆంధ్రరాష్ట్ర మత్స్యపారిశ్రామిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. పి. గోపాలంగారు ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు:

"ప్రతి సంవత్సరం సెప్టెంబరు, అక్టోబరు మాసాల్లో గొయ్యలు, రాములు ఎక్కువగా దొరుకుతాయి. నవంబరు లగాయితు మార్చివెలాఖరు వరకు సముద్రంలోను, ఉప్పుటేరుల్లోను చేపలు విస్తారంగా దొరుకుతాయి. వీటికి రవాణా మార్కెటింగ్ సౌకర్యాలు లేనందువల్ల చౌకధరకు విక్రయించవలసి వస్తున్నది. ఎండుచేపబాగుచేసి నిల్వవుంచేపద్ధతి తెలియనందువల్ల పుసుగు పడుతున్నాయి. దుర్వాసనవచ్చి త్వరలో పాడైపోతున్నాయి. నాలుగు చోట్లనుంచి పచ్చి చేపలు మార్కెట్టుకు రావటంతో కొనేదిక్కులేక పోతున్నది. ఇదీ ప్రస్తుతం చేపల మార్కెట్టు పరిస్థితి.

ఈ దుస్థితిని తొలగించాలంటే ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ యాజమాన్యాన సగం, ప్రయివేటు యాజమాన్యాన సగం పెట్టుబడితో మార్కెటింగ్ కార్పొరేషనులు తాలూకాకు ఒకటి చొప్పున స్థాపించాలి. సరుకు కనీస రేట్లకు ఖరీదుచేయించి ఇతర ప్రదేశాలకు ఎగుమతి చేయించాలి. సరుకు సత్వరాన మార్కెట్టుకు చేర్చడానికై మోటారు వ్యానులు, లారీలు, లాంచీలను వేయించాలి. వివిధ సెంటర్లలో ఫిష్‌యార్డులు స్థాపించి ఎండుసరుకు ఆధునిక పద్ధతిలో తయారు చేయడానికై డ్రైయింగు ఇవ్వాలి. ఇందుకోసం ప్రభుత్వం పూనుకుంటేనే పరిశ్రమ ముందుకు పోగలదు. గతనెల 10 వ తేదీ మార్కెట్టురేట్లు యీదిగువ రీతిగా ఉన్నాయి. దీనివల్ల పరిశ్రమ యే రీతిగావుందో గమనించగోరుతున్నాను. చేపలపేరు, ప్రస్తుతంవున్న మార్కెట్టురేటు (బ్రాకెట్లలో కనీస రేటు) ఇవ్వబడ్డాయి.

(1) పెద్దగొరక మణుగు రు. 9 (రు. 15), (2) మాగచేప రు. 12 (రు. 20), (3) పండుగొప్ప రు. 12 (రు. 20), (4) చిన్నగొరక రు. 7 (రు. 14), (5) బల్లపరిగె రు. 7 (రు. 11), (6) కోరువాయి రు. 8 (రు. 14), (7) పూసపరిగె రు. 8 (రు. 14), (8) సార్ర రు. 3 (రు. 6) (9) రొయ్య రు. 7 (రు. 12), (10) కిడ్డల్లు 100 రు. 0-10-0 (రు. 1) (11) కుక్కసావడ 100 రు. 0-12-0 (రు. 1-8-0) (12) తెల్లసావడ 100 రు. 0-10-0 (రు. 1-4-0.)

ఈ కనీస రేట్లకు తగ్గకుండా మార్కెట్టు రేట్లు ఉండేలాగున ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆంధ్రరాష్ట్ర మత్స్య పారిశ్రామిక సంఘం కోరుతున్నది. ప్రస్తుతంవున్న రేట్లుగత సంవత్సరంమీద సగానికిసగం వరకు పడిపోయాయి. కనుక ప్రభుత్వం తక్షణం యీ దిగువ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

"చేపలకు కనీసరేటు తగ్గకుండా చూడాలి. ప్రభుత్వ ఆధ్వర్యాన మార్కెటింగ్ కార్పొరేషనులు స్థాపించాలి. వివిధ సెంటర్లలో ఫిష్‌యార్డులు స్థాపించాలి. గ్రామాల నుంచి మార్కెట్టుకు సరుకు తెచ్చేందుకు మోటారువ్యానులు, లారీలు, లాంచీలు ఏర్పాటుచేయాలి. మునిసిపల్, పంచాయితీ మార్కెట్లలో పన్నులు తగ్గించాలి."

విశాఖ ఆస్పత్రి పనివారి కోర్కెలు

సత్వర పరిష్కారానికై ట్రేడ్ యూనియన్ ప్రతినిధుల విజ్ఞప్తి

విశాఖపట్నం, ఫిబ్రవరి 10

ఏడు సంవత్సరాలుగా అపరిష్కృతంగా వున్న విశాఖపట్నం కింగ్ జార్జి ఆస్పత్రి పనివారల కోర్కెలను సత్వరమే ఫలోన్ముఖంచేసి, సమ్మె పరిస్థితిని తప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ నిన్న ఇక్కడ సిటీ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో తీర్మానించారు. సుమారు ఇరవై ట్రేడ్ యూనియన్‌లకు చెందిన ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు.

ఆస్పత్రి పనివారల తగాదాను సత్వరమే పరిష్కరించేట్లు ప్రభుత్వం పైన, అధికారులపైన వత్తిడి తేవాలని విశాఖపట్నంలోని ట్రేడ్‌యూనియన్ లన్నిటికి విజ్ఞప్తి చేశారు. మధ్యవర్తిద్వారా తగాదాను పరిష్కారం చేసుకోవలసిందిగా ఆస్పత్రి పనివారల సంఘానికి సలహా ఇవ్వాలని కూడా నిశ్చయించారు.

నూతన కార్యనిర్వాహకవర్గం ఎన్నికయ్యేవరకు శ్రీ ఎం. భద్రమూర్తి శర్మగారు సిటీ ట్రేడ్ యూనియన్స్ కన్వీనరుగా వుండాలని తీర్మానించారు.

ఇబ్రహీంపట్నం ప్రజల చొరవ

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 12

ఇబ్రహీంపట్నానికి చుట్టుపట్ల గ్రామాలలో మశూచివ్యాధి వున్నప్పటికి, ఆరోగ్య శాఖాధికారులు పారిపత్యం విషయమై తగుశ్రద్ధ తీసుకోలేదు. అందువల్ల గ్రామ ప్రజలు, కార్మికులు చొరవతీసుకొని, 1100 చదరపు అడుగుల ఉపరిభాగంగల మురికి గోతులను పూడ్చివేశారు. మురికి పోవడానికై 150 అడుగుల పొడవు గల రెండు కాలువలను త్రవ్వారు.

కలకోట

మధిర, ఫిబ్రవరి 12

మధిర తాలూకా కలకోటలో వెనుకబడిన జాతులసంఘ ఆధ్వర్యాన 10 వ తేదీన బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ సైడిపల్లి వారాసుబ్బరావుగారు అధ్యక్షత వహించారు. సుమారు 200 మంది ప్రజలు హాజరయారు. శ్రీయుతులు వి. ఎ. బాజ్జి, నాగేశ్వరరావు మున్నగువారు వెనుకబడిన జాతులవారి కష్టసుఖాలను వివరించారు.

ప్రకటన

ది బాపట్ల పంచాయితీ కోర్టు ఫయిల్ నెం. 173/55 దు దావా

వాది: పంగులూరు శీతారామయ్య, సా॥ కంకటపాలెం.

ప్రతివాది: నంగనం వీరయ్య, సా॥ బాపట్ల.

ఈ దావాలో ప్రతివాది వాదికి రూ. 63-8-0 బాకీవున్నాడనిన్నీ, ఆ బాకీని యిప్పించవలసినదిగా కోరుచూ దాఖలు చేయబడినది. ప్రతివాదికి నోటీసు నిమిత్తం ది 10-3-56 వ తేది మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేయబడినది. గాన ప్రతివాది కోర్టుకు హాజరయి ఆక్షేపణలున్న తెలుపుకొనని యెడల పరోక్షమందు తీర్మానించ బడునని యిందు మూలముగా తెలియజేయనైనది.

చల్లా కోటేశ్వరరావు,
ప్రెసిడెంటు, 11-2-56.

ఒక నెలవరకు మాత్రమే తగ్గింపు-ధర. నేటి నెలకే 3 సంవత్సరములు గ్యారంటీ.



రేడియో

విజయవాడ: (357.1 మీటర్లలో) ఉదయం:	ఫిబ్రవరి 15బుధ॥ మద్రాసు బి. (211.3 మీటర్లలో) ఉదయం:	హైద్రాబాద్: (411.0 మీటర్లలో) ఉదయం:
6-50 స్వాగతము;	6-50 స్వాగతము;	6-50 సుప్రభాత్;
6-55 ప్రసారవిశేషాలు;	7-0 (తె. వా.);	6-55 కార్యక్రమవివరణ
7-0 (తె. వా.);	7-15 కృతిమణిమాల;	7-0 (తె. వా.);
7-15 ఉదయగానం;	8-0 (ఆం. వా.);	7-15 ఉదయగానం;
7-30 వీణ;	12-0 కార్మికులకు;	8-0 (ఆ. వా.);
8-0 (ఆం. వా.);	1-0 గీతమాలిక;	8-15 (హిం. వా.);
12-30మా॥విద్యార్థులకు;	1-30 (ఆం. వా.);	8-30 ఖయాల్ వైరవ్;
1-30 గీతావళి;	1-40 గానమంజరి;	12-30 మిలేజులుగానే;
1-40 హిందీలోవార్తలు	1-50 (తె. వా.);	12-50 (మ. వా.);
1-50 (తె. వా.);	2-0 గోటువాయిద్యం;	1-0 శాస్త్రీయసంగీత్
2-15 ఉ॥ విద్యార్థులకు;	4-0 ప్రా॥విద్యార్థులకు;	1-10 గానమంజరి;
4-0 ప్రా॥ విద్యార్థులకు	5-30 లలితగీతం;	1-50 (తె. వా.);
5-30 వయోలిన్;	6-0 (ఆం. వా.);	5-30 సంకీర్తనం;
6-15 (ప్రాం. వా.);	6-15 (ప్రా. వా.);	6-0 క. కార్యక్రమం;
6-25 స్థానిక ప్రకటనలు;	6-30 గ్రామస్థులకు;	6-30 పోటీఆటలసమాచారం
6-30 గ్రామస్థులకు;	7-0 (తె. వా.);	6-40 స్థానిక ప్రకటనలు;
7-0 (తె. వా.);	7-15 గ్రామస్థులకు;	6-45 గ్రామసీమ;
7-15పురాణ కాలక్షేపం;	9-0 (ఆం. వా.);	7-0 (తె. వా.);
7-30 వాద్యసంగీతం;	9-30 సాహిత్యసంచిక;	7-30 గ్రామసీమ;
7-45 పుస్తకపరిచయము;	10-15 గానలహరి;	8-50ఆంగ్లోసీమాత్యూస్
8-0 కర్తవ్యాలు నాటిక;	10-30 సమాప్తి.	9-30ఆర్మోంద్రశర్మ ప్ర.
8-50 విరామసంగీతం;		9-0 (ఆం. వా.);
9-0 (ఆం. వా.);		9-15 (ఉ. వా.);
9-30 వాద్యబృందము;		10-0 శాస్త్రీయసంగీతం;
10-0 సమాప్తి.		11-0 సమాప్తి.

విశాలాంధ్ర నోట్ పుస్తకాలు

* సైజు 4½" × 3½"
* 100 పేజీలు
* మంచి రకం పేపరు
* ఖరీదు 0—2—0
* వ్యాపారులకు 20% కమీషన్

విశాలాంధ్ర ప్రచురణాలయం
బకింగ్‌హాంపేట పోస్టు విజయవాడ 2

గొప్ప యస్. బి. సి. స్టీల్ బాల్స్

అందమైన రయారుచేయబడిన యీ చిన్న వస్తువులు రాకెటులాగా పనిచేయును. సీకాయ చేత సైకిల్ బరువంతటినీ అక్షరాలా చెప్పాలంటే యీ చిన్న వస్తువులే భరించుచున్నాయి.

SMOOTH WORKING WITH NBC స్టీల్ బాల్స్

నేషనల్ బేరింగ్ కంపెనీ లిమిటెడ్,
జయపూర్, రాజస్థాన్.

కలకత్తా ఆఫీస్: ఇండియా ఎక్స్ఛేంజి. పోస్ట్ నెం. 22-2118.
బొంబాయి ఆఫీస్: 26, కాలిఘాట్ ఏవీ, బల్లార్డ్ ఎస్టేట్. పోస్ట్ బాక్స్ నెం. 261484.

యే వయస్సులోనైనా యే పరిస్థితులలోనైనా సరే

వెయ్యూపిన్ "మెర్కురీ"
సేవించి దగ్గును అరికట్టండి

అందరి కెమిస్టులవద్ద దొరుకును



హెచ్చెస్ లిమిటెడ్, హెచ్, కెమికల్ వర్క్స్, స్విస్ కస్టమ్ కెమికల్స్, వీటితో పని చేసే వ్యవస్థచే, భారత దేశములో తయారుచేయబడినది.
ఇన్ఫా లి.
పోస్టాఫీస్ బాక్స్ నెంబర్ 1041 బొంబాయి 1

భాషారాష్ట్రాల ఆందోళన కృత్రిమంగా సాగుతున్నదట

(1 వ పేజీ తరువాయి)

పునర్నిర్మాణ సమస్యను భాషాప్రాతిపదికపైనే పరిశీలించడం సాధ్యం కాలేదు.

వివిధ భాషలు మాట్లాడే ప్రాంతాలను కలిపి రాష్ట్రాన్ని నిర్మించినప్పటికీ, అన్ని భాషల అభివృద్ధికి సమానావకాశాలు ఇవ్వబడతాయి. అలాగే, ఒకే భాష మాట్లాడే ప్రాంతాన్ని రెండు మూడు రాష్ట్రాలుగా నిర్మించవచ్చు. కాంగ్రెస్ మొదట్లో భాషా రాష్ట్రాల నినాదాన్ని తీసుకున్నప్పుడున్న పరిస్థితికీ నేటికీ తేడావుంది.

ఈ సమస్యను అంతిరుంగా పరిశీలించివేయడానికి, ప్రభుత్వం కమిషన్‌ని నియమించింది. ఆ కమిషన్ నివేదిక రాగానే దానిని అమలుపర్చాలని సంకల్పించింది. అయితే, ఏ ప్రతిపాదన నీవైనా భేదాభిప్రాయం వున్నట్లయితే, పరస్పరాంగీకారం కుదిరే నిర్ణయాన్ని ప్రభుత్వం అంగీకరించాలని నిశ్చయించుకుండింది. కాని హఠాత్తుగా కొత్త సంఘటనలు జరిగాయి. కొన్నిచోట్ల హింసాచర్యలు సాగాయి. బొంబాయి, ఒరిస్సాలలో ఇది ముఖ్యంగా ప్రదర్శితమైంది. ఇది చాల బాధకలిగించింది. ఇందువల్ల ఇండియా ప్రపంచం ముందు తలవొంచుకోవలసి వచ్చింది.

బొంబాయి సమస్య

బొంబాయి సమస్యను గురించి మాట్లాడుతూ ఆజాద్ ప్రస్తావించి, కమిషన్ యీ విషయంలో చక్కటి సూచన చేసిందన్నారు. కాని అది ప్రజలకు నచ్చలేదు. మూడురాష్ట్రాలు నిర్మించాలనే సూచనను ప్రథమంలో చేసింది నేనే. మరాఠీ ప్రజలంతా ఒకే రాష్ట్రంలో నివసించగోరుతున్నారనే అభిప్రాయంతోనే నీ ప్రతిపాదన చేశాను. మరాఠీ ప్రజలంతా ఒకే రాష్ట్రంలో లీనం చెయ్యడం అవసరమని మేము భావించలేదు. కాని ఈ వాంఛను మేము పానుభూతితో చూశాము. మహారాష్ట్రతో కలవమని విదర్భ ప్రజలకు నచ్చచెప్ప ప్రయత్నించాము. ఇక బొంబాయి నగర సమస్య మిగిలింది.

బొంబాయి నగరం మహారాష్ట్రకు చెందితే మంచిదే. దీన్ని మేము ప్రతిఘటించవలసిన కారణం లేదు. కాని బొంబాయినగరంలో నివసిస్తున్న వారంతా ఇందుకు అంగీకరించలేదు.

అందుచేత ఈ విషయంలో ఒప్పందంలేనపుడు, బొంబాయిని వేరుగా ఉంచడంతప్ప గత్యంతరంలేక పోయింది. బొంబాయి నగరాన్ని వేరుగావుంచితే, తమ అభీష్టం చాల వరకు నెరవేరినట్లనని ఈ సమస్యతో సంబంధమున్నవారు మొదట్లో మాకు చెప్పారు. కాని కొంతమంది పార్లమెంటు సభ్యులు నాదగ్గరకువచ్చి, బొంబాయిని ప్రత్యేకరాష్ట్రం చేయడంకన్నా, దాన్ని కేంద్రం పరిపాలించితే బాగుంటుందని, అది తమకు మరింత ఆమోదకరంగా వుంటుందని చెప్పారు. ఇదే మీ అభిప్రాయమైతే మేము పరిశీలిస్తాం అని చెప్పాను. కాని వారితర్వాత, బొంబాయిని ప్రత్యేక రాష్ట్రం చేసివేయాలని చెప్పారు. దీన్నికూడా పరిశీలిస్తామన్నాం. కాని మళ్లా వాళ్లు మనస్సు మార్చుకొన్నారు. బొంబాయిని కేంద్రమే పాలించాలన్నారు. దీన్ని అంగీకరించాలని నిశ్చయించాం. ప్రజాస్వామ్య వ్యవస్థలో, వివిధాభిప్రాయాలను పరిశీలించిన తర్వాత మనం నిర్ణయాలు తీసుకోవాలి. కాని బొంబాయిని కేంద్రపాలితంచేస్తామనే నిర్ణయాన్ని ప్రకటించగానే, అల్లర్లు ప్రారంభమైనాయి. లూటీలు జరిగాయి. గూండాగిరి వైరవిహారం చేసింది. ఈ నిర్ణయాన్ని హింసాచర్యలతో మార్చాలని ప్రయత్నించారు. ఇది ఎలా సాధ్యం? మన దేశంలో ఏదైనా జరగవచ్చు కాని, హింసాచర్యలఫలితంగా ప్రభుత్వం తన నిర్ణయాలను మార్చుకోవడంమాత్రం జరగదు.

హింసాచర్యలవల్ల నిర్ణయాలు మారవు

బలప్రయోగంతో ప్రభుత్వ నిర్ణయాలనుమార్చివేయగలమని ఏ వర్గమైనా భావిస్తున్నట్లయితే, దాన్ని అంగీకరించం అని నేను స్పష్టం చేయదలచాను. ఇలాంటి విషయాన్ని మనం క్షణిక కాలంపాటు అంగీకరించినప్పటికీ ప్రజాభిప్రాయం మారినతర్వాత, కొన్ని చోట్ల కాంగ్రెస్‌వారు ముందట్లో తటపటాయించినా, ఆ తర్వాత ధైర్యంగా తమ అభిప్రాయాలను ప్రజలకు తెలిపినందున, తినాదాలన్నీ సమసి పోయాయి. కాంగ్రెస్ అధిష్టాన వర్గ సలహాలకుతృణీకరించి, కాంగ్రెస్ వాదులు ఈ తినాదాలలో చేయిచేసుకున్న చోట్లలోనే, అసమంజసమైన ఘటనలు జరిగాయి.

ఒకరాష్ట్రం భాషా ప్రాతిపదికపైనే ఏర్పడినపుడే భాష అభివృద్ధి అవుతుందని వాదించడంహాస్యాస్పదం. భాషలు అభివృద్ధి కావలసిందే. కాని మనం భాషలకు బానిసలు కారాదు.

ఏకభాషకల జిల్లాయే మన దేశంలో కనబడదు. అందుచేత ఒకే భాషమాట్లాడే రాష్ట్రాన్ని ఏర్పర్చడం అసాధ్యం. ఈసమస్యపై తలకాయలు పగలకొట్టుకునేట్లయితే, ఏ ప్రాంతంలోనయినా మైనారిటీ భాషల ప్రజలు తమ ఇళ్లు వదులుకొని పోవలసివుంటుంది. ఈ పరిస్థితులలో దేశం ఐక్యంగా ఎలా వుండగలుగుతుంది? ఈ విధమైన దృక్పథం భారతీయ సంస్కృతికే ముప్పుతెస్తుంది. జాతి ఛిన్నాభిన్నమైపోతుంది.

ఆంధ్రకోసం, మహారాష్ట్రకోసం, మరో దానికోసం చస్తామని కొందరంటున్నారు. అంటే, వారు దేశానికంటే తమ రాష్ట్రానికి ప్రాధాన్యత ఇస్తున్నారన్నమాట. ఈపరిస్థితులలో దేశం ఎలా కలిసికట్టుగా వుండగలుగుతుంది?"

పంత్ ప్రసంగం

తీర్మానాన్ని పండిత పంత్ బలపరచారు. నిన్నటిలాగా అకాలీల, మహాపంజాబీ వాదుల ఉద్రేగింపులు లేనందున, ప్రజలు ఎక్కువగా కాంగ్రెస్ మహాసభకు ఇవాళ హాజరవగలిగారని సంతోషం వెలిబుచ్చారు. పంజాబులోని హిందువులు, సిక్కులు కలిసి జీవించడం తప్పనిసరి అని పండిట్ పంత్ అన్నారు. వారు పోట్లాడుకుంటే, ఉభయులకు నష్టం కలుగుతుందన్నారు. హిందువుల, సిక్కుల రక్తం జలియన్‌వాలా బాగ్‌లో, మళ్ళీ 1947-48 లో కలిసి పారింది. వారిమధ్య అనైక్యత ఎలా సాధ్యం అని ప్రశ్నించారు. హిందువులు, సిక్కులు కలిసి వున్నపుడే పంజాబ్ ఉచ్ఛస్థితికి రాగలదని, పంజాబీభాష, సంస్కృతుల రక్షణ ఏర్పడగలదని అన్నారు.

"రాష్ట్రాల నిర్మాణ సమస్యపట్ల పత్రికలు, రాజకీయనాయకులుఎక్కువ శ్రద్ధకనబరిచారు. కొన్నిచోట్ల కాంగ్రెసువారుకూడా ఆందోళనలో పాల్గొన్నారు. అయితే ఒక విషయం స్పష్టమైంది. కాంగ్రెసువారు సరియైన మార్గం చూపిస్తే ప్రజలు వారిని అనుసరిస్తారు. వారు తప్పుడు మార్గం చూపిస్తే, ప్రజలు తప్పుదారి పట్టుతారు. అలాంటి నాయకులు పడిపోయి ప్రజాప్రవాహంలో కొట్టుకు పోయారు.

రాష్ట్రాల సమస్య మనం సక్రమ దృష్టితో చూడాలి. ఈగలాంటి దాన్ని మొసలిగా భావించ నవసరం లేదు. ఇదివరలో రాష్ట్రాలు శాస్త్రీయ పద్ధతిలో నిర్మితంకాలేదు. యాదృచ్ఛికంగా చాల ప్రాంతాలు కలిసిపోయాయి. అందుచేత వాటిని పునర్వ్యవస్థీకరించ వలసిన అవసరం ఏర్పడింది. భాషాప్రాతిపదికపై రాష్ట్రాలను ఏర్పాటుచేయాలని కాంగ్రెస్ గతంలో వాదించినవిషయం నిజమే. కాని, అధికారంలోకి రాగానే కళ్లుమూసుకుని, గుడ్డినిర్ణయాలు తీసుకుంటామని అది చెప్పలేదు.

భాష అప్రధానమైనదిని 1946-47 లో ధార్‌కమిషన్ చెప్పింది. అలాగే జవహర్ - వల్లభాయి-పట్టాభి కమిటీకూడా రాష్ట్రాల నిర్మాణానికి భాషమాత్రమే ప్రాతిపదిక కారాదని చెప్పింది. భాషకు ప్రాముఖ్యత వుండవలసిందే కాని, అదే మొదలూ తుదీకాజాలదు. వాస్తవానికి, గత పదేళ్ళచరిత్రను చూచినట్లయితే, ఈ భాషాప్రాతిపదికకు అంత ప్రాముఖ్యత ఇవ్వరాదని కాంగ్రెస్ మహాసభ ప్రతిఏడూ స్పష్టం చేస్తూనే వచ్చింది.

ప్రతికక్షులు ఆందోళన రెచ్చగొట్టారట

భాషారాష్ట్రాల ఆందోళన కృత్రిమంగా సాగుతున్నది. కాంగ్రెసు పార్టీ రాజకీయ ప్రతికక్షులు దాన్ని ప్రధానంగా రెచ్చగొట్టారు. ఒరిస్సాలో ఫ్యూడల్ రాజుల ఏజంట్లు ఈ ఆందోళనను లేవదీశారు. బ్రిటిష్ కాలంలో ఏర్పాట్లను వీ రెన్నడూ కాదనలేదు. కాని ఇపుడు ట్రేషన్లు లేగులబట్టారు. కొన్ని ప్రాంతాలను ఒరిస్సాలో చేర్చలేదని జాతికే నష్టం కలిగించారు.

కొన్నిచోట్ల కాంగ్రెస్‌వారే బలహీనత కనబరిచారు. ప్రజాభిప్రాయం పేరిట, అనుచితమైన అభిప్రాయాలు వెలిబుచ్చారు. రాష్ట్రాలలో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతికూలాభిప్రాయాలు వెలిబుచ్చినందున, తప్పుడు ఆందోళనకు మరింత బలం కలిగింది. కాంగ్రెస్ అధిష్టానవర్గ నిర్ణయాలకు వ్యతిరేకంగా పోయింది. దానిపై కొన్ని సందేహాలున్నవారుకూడా సోషలిస్టు సమాజ వ్యవస్థను స్థాపించడానికి తీసుకొంటున్న చర్యలను ఇప్పుడు స్వయముగా చూడగలుగుతున్నారు. సోషలిస్టు సమాజ లక్ష్యానికి కొద్దిపుంది మాత్రమే వ్యతిరేకంగా వున్నారు. తతిమ్మా ప్రజలంతా అనుకూలమే. అయితే సోషలిస్టు సమాజ స్థాపన క్రమక్రమంగా జరుగుతుంది. ఈ సందర్భంలో ఖచ్చితమైన ఏ ఒక సిద్ధాంతం అనుసరించ బడదు. కమ్యూనిస్టులూ కొంతమంది సోషలిస్టులూ దీనిని గుర్తించడం లేదు. వారు తమ మనస్సుల్లో కొన్ని అభిప్రాయాలను ఏర్పరచుకొని అందుకు భైదీలయ్యారు. తమ మనస్సులో కట్టుకొన్న ఈ గూడులకు దేశాన్ని తిట్టినీ వారు ఎలా పరిమితం చేయదలచుకొన్నారో నాకు అర్థం కావడంలేదు. మన ముందు కొన్ని ఉన్నతాశయాలు వుంచుకోవాలనీ, ఒక లక్ష్యాన్ని పెట్టుకోవాలనీ నేను అంగీకరిస్తాను. మనం ఎక్కడికి వెడుతున్నామో తెలుసుకోవడానికి అది అవసరం. కాని గమ్యస్థానం చేరుకొనే పద్ధతిని గురించి ఇప్పుడే మన మనస్సులో నిర్ణయించుకొని దానికి బద్ధులై వుండటం సరి కాదు. మారుతున్న ప్రపంచంలో అలాంటిపద్ధతి అనుసరించడంసరికాదు. కొంతమంది తాము విప్లవకారులమని చెప్పుకొంటూ అభివృద్ధి నిరోధక పద్ధతులను అనుసరించుతున్నారు. అయితే యిదంతా నేను ఎవరినీ నిందించే ఉద్దేశ్యంతో చెప్పడంలేదు. మన కమ్యూనిస్టు సోదరులు విప్లవ పద్ధతులకు విరుద్ధమైన దృక్పథంతో సమస్యలను పరిశీలించుతున్నారు. తాము స్వయంగా తమ మనస్సులో నిర్మించుకున్నగూడులలో చిక్కుకొనిపోయి పాతినాదాలను అదేపనిగా వల్లించుతున్నారు. ఈ కమ్యూనిస్టు సోదరుల కండ్లన్నీ దేశం వెలుపలికే చూస్తాయి. తమ దేశాన్నే వారు అర్థం చేసుకోలేక పోయారు. విప్లవాన్ని తీసుకొనివచ్చే పద్ధతి ఇది కాదు. ఒక్కొక్కసారి వారు చేసే పనులవలన తాము ఆశించిన ఫలితాలకు విరుద్ధంగా కూడా జరగడం కద్దు. తత్ఫలితంగా ఇతరులలో దురభిప్రాయాలు కలుగుతున్నాయి కూడా. అందువలననే వారిని అభివృద్ధి నిరోధకులని నేనంటున్నాను. అయితే వాళ్ళు చెడ్డవాళ్ళని చెప్పేందుకు నేనిలా అనడంలేదు. వాళ్ళుచేసే పనులను నేను శాస్త్రీయ దృక్పథంతో వివరించుతున్నాను.

తీవ్రమైన భాషను ప్రయోగించడం వలనా, తళతళ మెరిసే కత్తిని ఝుళిపించడంద్వారా విప్లవాన్ని తీసుకొని రాగలమని కొందరు అనుకుంటారు. అలాంటిపద్ధతులద్వారా వారు విప్లవాన్ని సాధించలేరని నేను మీకు గట్టిగా చెప్పగలను. మన దేశం ఒకే పెద్ద విప్లవాన్ని - సాంఘిక, ఆర్థిక విప్లవాన్ని - తీసుకొని రావలసి వుంది. రక్తాన్ని ధారపోయడంద్వారా చాల పనులుజరిగాయి. కాని ఇప్పుడు మనం ప్రపంచం ముందు ఒక నూతన పంథాను వుంచుతున్నాం. అందరూ ఈ పంథాను ఆమోదించకపోవచ్చు. అయినప్పటికీ ఈపంథాను మనం అనుసరించి శాంతియుత పద్ధతులద్వారా సోషలిజాన్ని సాధించగలమని ప్రపంచానికి మనం చెప్పగలం.

వర్గ పోరాటాలపై నెహ్రూ అభిప్రాయాలు

శ్రీ నెహ్రూ వర్గపోరాటాన్ని గురించీ, వర్గవైరుధ్యాలను గురించి ప్రస్తావించి ఇలా అన్నారు:

మన కమ్యూనిస్టు సోదరులూ, కొంతమంది సోషలిస్టు సోదరులూ ఎల్లప్పుడూ వర్గవైరుధ్యాలను గురించి మాట్లాడుతూ వుంటారు. వారు చెప్పేది కొంతవరకు నిజమే. అయితే ఆ నిజం అంతవరకే. నేడు ప్రపంచం వున్న పరిస్థితులలో వర్గపోరాటంవున్నమాట నిజమే. లేదనడం అంటే సత్యాన్ని కాదని కండ్లు మూసుకొనడమే కాగలదు. అయితే దీనికి మరొక వైపుకూడా వుంది. దేశంలోని సమస్యలను పరిష్కరించేందుకు వర్గపోరాటాన్ని హెచ్చుచేయాలా లేక దానిని తగ్గించాలా అన్నదే నేటి సమస్య. గత కాలాన్ని గురించి నేను చెప్పటంలేదు. కాని ఇప్పుడుమాత్రం వర్గపోరాటాలను హెచ్చుచేయడంవలన మన సమస్యలు పరిష్కరించబడవు. ముఖ్యంగా ప్రజాతంత్ర దేశంలో ఈ వర్గ వైరుధ్యాన్ని తొలగించేందుకు వేరే యితర మార్గాలున్నాయి. ఇది కాంగ్రెసు మార్గం. కాబట్టి కమ్యూనిస్టులూ, సోషలిస్టులూ 19 వ శతాబ్దపు లేక 20 వ శతాబ్దపు ఆరంభంలోని యూరప్ చరిత్రను చూసి, అప్పుడక్కడ అనుసరించిన పద్ధతులనే నేటి భారతదేశంలో అనుసరించడానికి ప్రయత్నించడంలో అర్థంలేదు.

విశాలాంధ్ర ప్రకటన త్వరలోనే సంభవం

అమృతసర్‌లో ఆంధ్ర కాంగ్రెస్ ప్రతినిధుల ఆశాభావం

మహీదనగర్, ఫిబ్రవరి 12

విశాలాంధ్ర నిర్మాణాన్ని ఆమోదిస్తూ త్వరలోనే కాంగ్రెసు కార్యవర్గం తన నిర్ణయాన్ని ప్రకటించుతుందని ఇక్కడ కాంగ్రెసు మహాసభలో పాల్గొంటున్న కొంతమంది కాంగ్రెసు ప్రతినిధులు ఆశించుతున్నారు.

రాష్ట్రాల పునర్నిర్మాణ సమస్యపై కాంగ్రెసు చేసిన తీర్మానాన్ని అనుసరించి ద్విభాషా, బహుభాషారాష్ట్రాల నిర్మాణానికవకాశంచేయడానికి కాంగ్రెస్ అధిష్టానవర్గ సభ్యులు వివిధ రాష్ట్రాల ప్రతినిధులలో తీవ్రంగా ప్రచారం చేస్తున్నట్లు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలియవస్తోంది.

ముందు విశాలాంధ్రను ఆమోదించవలసిందిగా ఆంధ్ర ప్రతినిధులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారి ద్వారాకాంగ్రెసు పెద్దలను కోరారు. విశాలాంధ్ర ఏర్పడిన తరువాత వివిధ రాజకీయ పార్టీలను, కాంగ్రెసువాదులనూ, శాసన సభ్యులను సంప్రతించిన మీదట ద్విభాషా రాష్ట్ర ప్రతిపాదనను గురించి ఆలోచిస్తామని వారు చెప్పినట్లు తెలుస్తోంది.

ఖనిజసంపద పెరిగిన నాడే దేశసౌభాగ్యం

కాంగ్రెసు మహాసభలో ఆర్థికతీర్మానంపై ప్రసంగిస్తూ ప్రధాని స్పష్టీకరణ

మహీదనగర్, ఫిబ్రవరి 12

ఖనిజ సంపదను బాగా పెంపొందించుకొన్ననాడే భారతదేశం సౌభాగ్యవంతం కాగలదని ప్రధాని నెహ్రూ కాంగ్రెస్ మహాసభలో ఆర్థిక తీర్మానంపై ప్రసంగిస్తూ చెప్పారు.

(నెహ్రూ ప్రసంగంలోని చాలా భాగాలను నిన్న నేపాతకులకందించాం నేడు మిగతా భాగాలనిస్తున్నాం సం॥)

ఉక్కు, బొగ్గు మొదలుగాగల ప్రధాన పరిశ్రమల అభివృద్ధి విషయమై ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో అత్యధిక ప్రాధాన్యత ఇవ్వబడింది. యంత్ర పరికరాలను తయారుచేసే యంత్రాగారాలను నెలకొల్పుకొనడం ద్వారానే భారతదేశం తన కాళ్ళమీద తాను నిలుబడగలిగి నిజమైన స్వాతంత్ర్యాన్ని సాధించుకొన గలుగుతుంది. అప్పుడది తన ఆర్థికావసరాలకోసం ఇతరదేశాలపై ఆధారపడవలసి అవసరంలేకుండాపోతుంది. భూగర్భంలో వున్న మన ఖనిజ సంపదను వెలుపలికి లాగడానికి మనం ప్రయత్నించుతున్నాం. మన దేశంలో నూనె కొరత చాల ఎక్కువగావుంది. నూనె మన పరిశ్రమల అభివృద్ధికి ఎంతగానో అవసరం. మనదేశంలో నూనె గనులు లభ్యమవుతాయనే ఆశతో పని చేస్తున్నాం. నూనె గనులకోసం పరిశోధనలు సాగించుతున్నాం. ఈ సందర్భంలో కొంత విజయాన్నికూడా సాధించాం. నూనెయేగాక పెట్రోలు కిరోసిన్, తదితర ఖనిజ సంపత్తికోసం కూడా యత్నించుతున్నాం.

ఈరకమైన పంచవర్ష ప్రణాళికలను అమలుజరపడం మూలంగా భారతదేశం ఇంతవరకూ పురోగమించకుండా అడ్డుపడుతున్న "గోడలను" నిర్మూలించుకొంటుంది. భారతదేశదారిద్ర్యం మూలంగా ఈ గోడలు సృష్టించబడినాయి. దేశం పురోగమించాలంటే పెట్టుబడి అవసరం. ద్వితీయప్రణాళికలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఈ గోడలను నిర్మూలించి దేశం త్వరితగతిని పురోగమించుతుంది.

ద్వితీయ ప్రణాళికలో జాతీయ ఆదాయాన్ని నూటికి 25 వంతులు పెంపొందించుకుందామనే లక్ష్యాన్ని పెట్టుకున్నాం. ఈ లక్ష్యాన్ని సాధించడంద్వారా దేశసౌభాగ్యం పెంపొందడమేగాక మన ప్రజలను వేధించుకొనితింటున్న కొన్ని స్వల్ప సమస్యలుకూడా పరిష్కారం అవుతాయి. ఈ స్వల్పసమస్యలు ప్రధానంగా మధ్యతరగతి ప్రజలకు సంబంధించినవి.

సోషలిస్టు సామాజిక వ్యవస్థను నిర్మించుకోవడమే భారతదేశం లక్ష్యం ఈ విషయంలో తుదినిర్ణయం జరిగిపోయింది. దానిపై కొన్ని సందేహాలున్నవారుకూడా సోషలిస్టు సమాజ వ్యవస్థను స్థాపించడానికి తీసుకొంటున్న చర్యలను ఇప్పుడు స్వయముగా చూడగలుగుతున్నారు. సోషలిస్టు సమాజ లక్ష్యానికి కొద్దిపుంది మాత్రమే వ్యతిరేకంగా వున్నారు. తతిమ్మా ప్రజలంతా అనుకూలమే. అయితే సోషలిస్టు సమాజ స్థాపన క్రమక్రమంగా జరుగుతుంది. ఈ సందర్భంలో ఖచ్చితమైన ఏ ఒక సిద్ధాంతం అనుసరించ బడదు. కమ్యూనిస్టులూ కొంతమంది సోషలిస్టులూ దీనిని గుర్తించడం లేదు. వారు తమ మనస్సుల్లో కొన్ని అభిప్రాయాలను ఏర్పరచుకొని అందుకు భైదీలయ్యారు. తమ మనస్సులో కట్టుకొన్న ఈ గూడులకు దేశాన్ని తిట్టినీ వారు ఎలా పరిమితం చేసుదలచుకొన్నారో నాకు అర్థం కావడంలేదు. మన ముందు కొన్ని ఉన్నతాశయాలు వుంచుకోవాలనీ, ఒక లక్ష్యాన్ని పెట్టుకోవాలనీ నేను అంగీకరిస్తాను. మనం ఎక్కడికి వెడుతున్నామో తెలుసుకోవడానికి అది అవసరం. కాని గమ్యస్థానం చేరుకొనే పద్ధతిని గురించి ఇప్పుడే మన మనస్సులో నిర్ణయించుకొని దానికి బద్ధులై వుండటం సరి కాదు. మారుతున్న ప్రపంచంలో అలాంటిపద్ధతి అనుసరించడంసరికాదు. కొంతమంది తాము విప్లవకారులమని చెప్పుకొంటూ అభివృద్ధి నిరోధక పద్ధతులను అనుసరించుతున్నారు. అయితే యిదంతా నేను ఎవరినీ నిందించే ఉద్దేశ్యంతో చెప్పడంలేదు. మన కమ్యూనిస్టు సోదరులు విప్లవ పద్ధతులకు విరుద్ధమైన దృక్పథంతో సమస్యలను పరిశీలించుతున్నారు. తాము స్వయంగా తమ మనస్సులో నిర్మించుకున్నగూడులలో చిక్కుకొనిపోయి పాతినాదాలను అదేపనిగా వల్లించుతున్నారు. ఈ కమ్యూనిస్టు సోదరుల కండ్లన్నీ దేశం వెలుపలికే చూస్తాయి. తమ దేశాన్నే వారు అర్థం చేసుకోలేక పోయారు. విప్లవాన్ని తీసుకొనివచ్చే పద్ధతి ఇది కాదు. ఒక్కొక్కసారి వారు చేసే పనులవలన తాము ఆశించిన ఫలితాలకు విరుద్ధంగా కూడా జరగడం కద్దు. తత్ఫలితంగా ఇతరులలో దురభిప్రాయాలు కలుగుతున్నాయి కూడా. అందువలననే వారిని అభివృద్ధి నిరోధకులని నేనంటున్నాను. అయితే వాళ్ళు చెడ్డవాళ్ళని చెప్పేందుకు నేనిలా అనడంలేదు. వాళ్ళుచేసే పనులను నేను శాస్త్రీయ దృక్పథంతో వివరించుతున్నాను.

తీవ్రమైన భాషను ప్రయోగించడం వలనా, తళతళ మెరిసే కత్తిని ఝుళిపించడంద్వారా విప్లవాన్ని తీసుకొని రాగలమని కొందరు అనుకుంటారు. అలాంటిపద్ధతులద్వారా వారు విప్లవాన్ని సాధించలేరని నేను మీకు గట్టిగా చెప్పగలను. మన దేశం ఒకే పెద్ద విప్లవాన్ని - సాంఘిక, ఆర్థిక విప్లవాన్ని - తీసుకొని రావలసి వుంది. రక్తాన్ని ధారపోయడంద్వారా చాల పనులుజరిగాయి. కాని ఇప్పుడు మనం ప్రపంచం ముందు ఒక నూతన పంథాను వుంచుతున్నాం. అందరూ ఈ పంథాను ఆమోదించకపోవచ్చు. అయినప్పటికీ ఈపంథాను మనం అనుసరించి శాంతియుత పద్ధతులద్వారా సోషలిజాన్ని సాధించగలమని ప్రపంచానికి మనం చెప్పగలం.

బహుభాషా రాష్ట్రాలకు ప్ర. సో. పార్టీ వ్యతిరేకత

పార్టీ కార్యవర్గం ఏకగ్రీవ తీర్మానం

కోయంబత్తూరు, ఫిబ్రవరి 12

పెద్ద బహుళరాష్ట్రాలను నిర్మించేందుకు రాష్ట్రాలను విలీనం చేయాలన్న కాంగ్రెసు కొత్తప్రతిపాదనకు ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం ఏకగ్రీవంగా తన వ్యతిరేకతను తెలియజేసింది.

ఇక్కడకు సమీపంలో వున్న పెరుందుర్రైలో ఆచార్య నరేంద్ర దేవ్ అధ్యక్షతన పార్టీ కార్యవర్గం నేడు ఎనిమిది గంటలపాటు సమావేశమై చర్చలు జరిపింది.

అలాంటి బహుభాషా రాష్ట్రాల నిర్మాణంవలన భారతదేశ ఐక్యతకు భంగం కలుగుతుందని కార్యవర్గ సభ్యులంతా అభిప్రాయ పడ్డారని తెలుస్తోంది. పెద్దరాష్ట్రాలను ఏర్పరిస్తే కొంతకాలంలో అవి కేంద్రం కంటేకూడా శక్తివంతమై ఐక్యతను విచ్ఛిన్నం చేసే ప్రమాదం గలదని స్పష్టం చేశారు.

ఈ సమస్యపై ఒక సుదీర్ఘమైన తీర్మానం రేపు విడుదలచేయబడు బడుతుంది.

తమిళ - కేరళ ప్రాంతాల ఏకీకరణ

కృష్ణమీనన్‌తో కామరాజ్ సుదీర్ఘ చర్చలు

మహీద నగర్, ఫిబ్రవరి 12

తమిళనాడ్, కేరళ ప్రాంతాలను కలిపి ఒక రాష్ట్రంగా నిర్మించే ప్రతిపాదనపై నేడిక్కడ శ్రీ కామరాజ్ నాడార్ శ్రీ వి. కె. కృష్ణమీనన్‌తో దీర్ఘంగా సంప్రతింపులు జరిపారు. ఆ తరువాత ఆయన తిరుగొచ్చి ముఖ్యమంత్రి శ్రీ గోవిందమీనన్‌తో కూడా మాట్లాడారు.

"దక్షిణ ప్రదేశ్" ప్రతిపాదన

అమృతసర్‌లో పెద్దగా చర్చించబడలేదని కేరళ మంత్రి వెల్లడి

త్రివేంద్రం, ఫిబ్రవరి 12

అమృతసర్‌లో కాంగ్రెసు మహాసభలో పాల్గొనేందుకు వెళ్ళిన తిరువాన్కూర్ కొచ్చిన్ హోమ్ మంత్రి శ్రీ ఎ. జె. జాన్ నేడు అనారోగ్య కారణంగా ఇక్కడకు తిరిగి వచ్చారు.

ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ అమృతసర్‌లో "దక్షిణ ప్రదేశ్" ప్రతిపాదనను గురించి పెద్దగా చర్చించనేలేదని చెప్పారు. ఈవేళ, రేపు, ఏమైనా చర్చించుతారేమోనని ఆయనంటూ ముఖ్యమంత్రి గోవిందమీనన్ కూడా రేపు బయలుదేరి వస్తారని తెలిపారు.

చైనా - జపాన్ దౌత్య సంబంధాలపట్ల చైనా ఆసక్తి

జపాన్ దుష్ప్రచారానికి చైనా ఖండన

హాంకాంగ్, ఫిబ్రవరి 11

చైనా, జపాన్ దేశాలమధ్య మామూలు రాజకీయ, దౌత్య సంబంధాలను నెలకొల్పేందుకు చైనా నుండి ప్రతిపాదనలేవీ జరగలేదని జపాన్ ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ చైనా ప్రభుత్వ విదేశాంగశాఖ నేడొక ప్రకటన చేసింది. ఈ ప్రకటనను నవచైనా వార్తా సంస్థ ప్రసారం చేసింది.

చైనా - జపాన్ దేశాల మధ్య దౌత్య సంబంధాలను తిరిగి నెలకొల్పేందుకు ప్రతిపాదనలేవీజరగలేదనిజపాను విదేశాంగమంత్రి మామోరుషిగెమిట్సు ఇటీవల చేసిన ప్రకటనను చైనా విదేశాంగశాఖ తన ప్రకటనలో ఉదహరించింది.

జపానువారు ఇలా ప్రచారం చేస్తున్నారు కాబట్టి, నిరుడు జూలై 15 వ తేదీ మొదలుకొని ఉభయ ప్రభుత్వాలమధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను ప్రచురిస్తున్నామని చైనా ప్రభుత్వం తెలిపింది.

ఉభయ దేశాల మధ్య దౌత్య సంబంధాలను తిరిగి నెలకొల్పేందుకు సంప్రతింపులు ప్రారంభించాలని మొన్న జనవరి 30 వ తేదీని చైనా ప్రధాని చౌ-ఎన్-లై ప్రతిపాదించిన విషయాన్ని ఈ ప్రకటనలో ఉదహరించారు.

నిరుడు ఆగస్టులో ఒకసారీ, నవంబరులో మరొకసారీ చైనాప్రభుత్వం ఇదే ప్రతిపాదన చేసిందనీ, అయినా జపానుప్రభుత్వం జవాబేమీ చెప్పలేదనీ చౌ-ఎన్-లై స్పష్టంచేసిన విషయాన్ని కూడా ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

జెనీవాలోని జపాను కాన్సల్ జనరల్ కియిచి తాతుకా, చైనా కాన్సల్ జనరల్ షెన్ పింగ్‌ల మధ్య నిరుడు జూలై 15 వ తేదీని జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను కూడా నేడు, ఇతర పత్రాలతోపాటు ప్రచురించారు. అది చైనాలోని జపాను వైదీల మార్పిడికి సంబంధించినది. ఉభయ దేశాల మధ్య మామూలు సంబంధాలు నెలకొనేయుకువర్తకం, తదితరప్రధాన సమస్యలను గురించి సంప్రతింపులు జరపడం చాల అవసరమని చైనా ప్రభుత్వం భావిస్తున్నదని షెన్ పింగ్ తన లేఖలో తెలిపారు.

బొంబాయి ప్రధానన్యాయమూర్తి ఇంటిలోకి కత్తి పట్టుకొని వెళ్లాలనుకున్న ఒకనినిఅక్కడ కాపలా పోలీసు కాల్చివేసాడు.

ఆసియా రాజ్యాల్లో సోవియట్ పలుకుబడి

అంచనా వేసేందుకు బ్రిటిష్ విదేశాంగ మంత్రి రహస్యాలాపం

లండన్, ఫిబ్రవరి 11

పడమటి ఆసియా రాజ్యాలలోనూ, తదితర ఆసియా ప్రాంతాలలోనూ సోవియట్, పశ్చిమరాజ్యాల పలుకుబడ ఎంతవరకున్నదో బ్రిటిష్ విదేశాంగ శాఖ మంత్రి శ్వీన్ లాయిడ్, వచ్చేమాసం భారత, పాకిస్తాన్, ఈజిప్టు, ఇరాన్, ఇరాక్, టర్కీ రాజ్యాలలో పర్యటించే టప్పుడు లెక్క కిడతారట.

మార్చి 6వ తేదీని కరాచీలో ప్రారంభమయే ఆగ్నేయాసియా కూటమి దేశాల విదేశాంగమంత్రుల సమావేశానికి వెళ్లేటప్పుడూ, అక్కడనుండి తిరుగు ప్రయాణంలోనూ ఆయన ఈ దేశాల రాజధానీ నగరాలను సందర్శిస్తారట.

ఆగ్నేయాసియా, బాగ్దాద్ సైనిక కూటముల నిర్మాణం జరిగినప్పటినుండీ భారత, బ్రిటిష్ ప్రభుత్వాల మధ్య సంబంధాలుమనుపటంతన్నే హర్షణీయంగా లేవని బ్రిటిష్ ప్రభుత్వవర్గాలు అనుకుంటున్నారు.

ఇండోచైనా సమస్యపై సమావేశం

పోలెండు ప్రభుత్వ ప్రతిపాదన

లండన్, ఫిబ్రవరి 11

జెనీవాలో 1954 మేలో జరిగిన ఇండోచైనా యుద్ధ విరమణ ఒడంబడిక అమలు జరగకుండా దక్షిణ వియత్నాం ప్రభుత్వం అడ్డుతగులుతున్నదనీ, ఆ ఒడంబడిక ప్రకారం ఈ ఏడాది జరగవలసిన అఖిల వియత్నామ్ ఎన్నికలుకూడా జరక్కుండా చేయదలచుకున్నదనీ తెలుపుతూ పోలెండ్ ప్రభుత్వం బ్రిటిష్, సోవియట్ ప్రభుత్వాలకు ఫిర్యాదు పంపింది.

దక్షిణ